నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

నగరనిజం
www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 346 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 5 బుధవారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జోరుగా టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు





- జిల్లా మహాసభ నేపథ్యంలో శరవేగంగా సాగుతున్న సభ్యత్వ నమోదు ప్రక్రియ
- శంషాబాద్ లో జోరుగా సభ్యత్వ నమోదు
- సభ్యత్వ నమోదుకు మరో రెండు రోజులు గడువు ఇవ్వాలంటున్న జర్నలిస్టులు

రాజేంద్రనగర్, మార్చి 4(నగరనిజం ప్రతినిధి) : త్వరలోనే టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా మహాసభ జరగనున్న నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా జర్నలిస్టుల సభ్యత్వ నమోదు ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. మహాసభ లోపు సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర శాఖ ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర శాఖ ఆదేశం మేరకు రంగారెడ్డి జిల్లాలో సత్వరమే జర్నలిస్టుల సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి జిల్లా కార్యవర్గానికి దిశా నిర్దేశం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు సభ్యులుగా కొనసాగుతున్న వారు రెన్యువల్ చేసుకోవాలని, కొత్తవారు సభ్యత్వ నమోదు చేసుకోవాలని జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ సూచించారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతం చేశారు. శంషాబాద్ మండలంలో టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు బొడ్డు మనోహర్, మహమూద్ అలీ ఖాన్, ప్రభాకర్ రెడ్డి, మైలారం వెంకటేష్, పోతుల నరసింహ యాదవ్ సారథ్యంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపట్టారు. ఇప్పటికే సభ్యులుగా ఉన్న జర్నలిస్టులు తమ సభ్యత్వాలను రెన్యువల్ చేసుకోగా..... మరికొందరు జర్నలిస్టులు కొత్తగా సభ్యత్వం నమోదు చేసుకున్నారు.



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు మంచర్ల నర్సింగ్ రావు, మన్నె మధు కిరణ్, ముస్తఫా, మహేందర్ గౌడ్, ఠాకూర్ పాల్గొన్నారు.

**● రాజేంద్రనగర్ లో జోరుగా సభ్యత్వ నమోదు**

మరోవైపు రాజేంద్రనగర్ లో సైతం టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టులసభ్యత్వ నమోదు ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఈ మేరకు సీనియర్ జర్నలిస్టులు ఏ భీమయ్య, దామోదర్ రెడ్డి, సూర్యనారాయణ, ప్రేమ్ కుమార్, శ్రీకాంత్, చందు, మహేష్, లక్ష్మణ్, ప్రభాకర్ తదితర జర్నలిస్టుల సారథ్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. మార్చి మూడవ తేదీ లోపు సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర కమిటీ సూచించిన నేపథ్యంలో ఇందుకు అనుగుణంగా సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేశారు. అయితే సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో సభ్యత్వ నమోదుకు మరో రెండు, మూడు రోజుల గడువు ఇస్తే బాగుంటుందని జర్నలిస్టులు కోరుతున్నారు.

# ఈనెల 8 వ తేదిన మెదక్ జిల్లాలోని అన్ని న్యాయస్థానాలలో లోక్ అదాలత్

## సీనియర్ సివిల్ జడ్జి జితేందర్




మెదక్ బ్యూరో/నగర నిజం: మంగళవారం మెదక్ కోర్టు ఆవరణ నుండి సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ ఈనెల 8న జరుగు లోక్ అదాలత్ పై ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీమార్గమే రాచమార్గము అనే సదుద్దేశ్యంతో కక్షిదారులకు త్వరిత మరియు సమ్మతమైన న్యాయం సులువుగా అందుబాటులో ఉండాలని దేశవ్యాప్తంగా ఈనెల 08 జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. జిల్లా న్యాయసేవాధికార సంస్థ గౌరవ చైర్ పర్సన్ గారి ఆదేశాలమేరకు కక్షిదారుల సౌకర్యార్థం ఈ నెల 1వ తేది నుంచే లోక్ అదాలత్ బెంచీలను ఆయా న్యాయస్థానాలలోనే ఏర్పాటు చేశామని చెప్పారు.. వివాహ సంబంధ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూమి తగాదాలు, డబ్బు తగాదాలు, ప్రమాదాల పరిహారం కేసులు, చిన్న చిన్న క్రిమినల్ కేసులు ఇలా వివిధ రకాల కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక సుహ్రుద్భావ మార్గం. అని అన్నారు అంతేకాకుండా కోర్టులో కేసువేసే అర్హత కలిగిన సమస్య ఏదైనా కేసు వేయకుండా ప్రిలిటిగేషన్ సెటిల్మెంట్ ద్వారా ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉం డదని, విలువైన సమయం, మనశాంతి మరియు డబ్బు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. పేదరికరం తో ఉన్నటువంటి వారు, న్యాయ సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్లో వేగంగా కేసులు పరిష్కారం అవటమే కాకుండా ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయన్నారు. కక్షిదారులు న్యాయస్థానానికి కట్టిన కోర్టు ఫీజు తిరిగి పొందవచ్చు అని వివరించారు.. లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కక్షిదారులకు న్యాయసమ్మతమైన కక్షిదారుల సమ్మతమైన నిబంధనలతో అవార్డు ఇస్తారన్నారు. దీని మీద అప్పీలుకి వీలులేకపోవటం వల్ల ఇదే చివరి తీర్పు అవుతుందని చెప్పారు. కావున మెదక్ జిల్లా కక్షిదారులు అందరూ కూడా ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ జాతీయ లోక్ అదాలత్ ని విజయవంతం చేయాలని, మరియు ప్రజలందరూ ఒక సామరస్య వాతావరణంలో ప్రశాంతంగా జీవించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కోరుతుందిని వివరించారు.

# ముదిరాజుల సత్తా చాటాలి -ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్

- నేడు శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఎమ్మెస్ గార్డెన్‌లో ముదిరాజుల కృతజ్ఞత సభ
- సభకు తరలిరానున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నీలం మధు ముదిరాజ్
- విస్తృత ఏర్పాట్లు చేసిన ముదిరాజ్ సంఘం నేతలు
- ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్





రాజేంద్రనగర్, మార్చి ,4,(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి ఎమ్మెస్ గార్డెన్ వేదికగా బుధవారం నాడు తలపెట్టిన ముదిరాజుల కృతజ్ఞత సభను జయప్రదం చేయాలని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. మహా సభకు ముదిరాజులు వేలాదిగా తరలివచ్చి తమ ఐక్యతను చాటాలన్నారు. శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఎమ్మెస్ గార్డెన్ లో బుధవారం నాడు (నేడు) ముదిరాజుల మహా సభను నిర్వహించ తలపెట్టారు. బీసీ కుల గణన ద్వారా ముదిరాజుల జనాభా లెక్కలను తేల్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పార్లమెంటులో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలపడానికి ఈ సభను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, శంషాబాద్ మండల్ మాజీ జడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, శంషాబాద్ మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మెరుగు సురేష్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నేతలు యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్, బొబ్బిలి శేఖర్ ముదిరాజ్, బొబ్బిలి ఉమామహేశ్వర్ ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, వినోద్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితర నేతలు మంగళవారం నాడు తొండుపల్లి లోని ఎమ్మెస్ గార్డెన్ ను సందర్శించి సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్.... స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు అవుతున్నా ఏ ప్రభుత్వం కూడా బీసీ జనాభా లెక్కలు తేల్చలేదని అన్నారు. ఈ తరుణంలో దేశంలోనే తొలిసారిగా రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణన తోపాటు ముదిరాజుల జనాభా లెక్కలను తేల్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ యువనేత, పార్లమెంటులో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కు కృతజ్ఞతలు చెప్పడానికి శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఎమ్మెస్ గార్డెన్ వేదికగా ముదిరాజుల కృతజ్ఞత సభను నిర్వహిస్తున్నట్లు బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రకటించారు. ముదిరాజుల కృతజ్ఞత సభకు ముదిరాజుల భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ముదిరాజుల ఐక్యతను చాటుకుని ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పాలని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.

# జాతీయస్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో సత్తా చాటిన రవితేజ

- విశ్వం ఎడ్యుకేషనల్ ఆధ్వర్యంలో పోటీలు
- జాతీయస్థాయి పోటీల్లో జయ కేతనం ఎగరేసిన పెద్ద షాపూర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ హై స్కూల్ విద్యార్థి కుక్కల రవితేజ
- రవితేజను అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,
- కరస్పాండెంట్ సంతోష్,డైరెక్టర్ బొద్ధం కపిల్ దేవ్, స్కూల్ హెడ్మాస్టర్ బొద్ధం స్వప్న






రాజేంద్రనగర్, మార్చి 4(నగరనిజం ప్రతినిధి): కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించాడు పెద్ద షాపూర్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ హై స్కూల్ విద్యార్థి కుక్కల రవితేజ. విశ్వం ఎడ్యుకేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన కుక్కల రవితేజ... జాతీయ స్థాయిలో మూడవ స్థానాన్ని దక్కించుకుని కాలర్ ఎగరేసాడు. మరోవైపు జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటిన సర్దార్ వల్లభాయ్ పటేల్ హైస్కూల్ విద్యార్థి కుక్కల రవితేజను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు స్కూల్ కరస్పాండెంట్ డి సంతోష్ కుమార్,డైరెక్టర్ బొద్ధం కపిల్ దేవ్,ప్రధానోపాధ్యాయురాలు బొద్ధం స్వప్న. విశ్వం ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ జాతీయ స్థాయి పోటీల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ హై స్కూల్ విద్యార్థి కుక్కల రవితేజ పాల్గొన్నారు.జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో 7 నిమిషాల 50 సెకండ్లలో 50 ప్రశ్నలకి 100 శాతం జవాబులు ఇవ్వడం ద్వారా రవితేజ సత్తా చాటాడు. ఈ పోటీలకి దేశవ్యాప్తంగా 5000 పాఠశాలల నుండి దాదాపుదేశవ్యాప్తంగాజిల్లా, మరియు రాష్ట్రస్థాయి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీల్లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 600 మంది విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరిలో శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ హై స్కూల్ కు చెందిన కుక్కల రవితేజ మూడవ స్థానంలో నిలవడం విశేషం.

**● రవితేజను ప్రశంసలతో ముంచెత్తిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

విశ్వం ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్, వేదిక్ మ్యాథ్స్ జాతీయ స్థాయి పోటీల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని పెద్ద షాపూర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ హై స్కూల్ విద్యార్థి కుక్కల రవితేజ సత్తా చాటడం పట్ల ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి పోటీల్లో మూడవ స్థానాన్ని దక్కించుకోవడం ద్వారా రవితేజ రాజేంద్రనగర్ నియోజకవర్గం తో పాటు రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచారని ఆయన ప్రశంసలతో ముంచెత్తారు. రవితేజను ప్రతి ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు.

**● చిచ్చరపిడుగు రవితేజ - సర్దార్ వల్లభాయ్ పటేల్ స్కూల్ యాజమాన్యం**



విశ్వం ఎడ్యుకేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్, వేదిక్ మ్యాథ్స్ జాతీయ స్థాయి పోటీల్లో కుక్కల రవితేజ సత్తా చాటడం తమ పాఠశాలకే గర్వకారణమని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్కూల్ కరస్పాండెంట్ డి సంతోష్ కుమార్, డైరెక్టర్ బొద్ధం కపిల్ దేవ్, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బొద్ధం స్వప్న పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఐదువేల పాఠశాలల నుండి 16 వేల మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా తమ స్కూల్ విద్యార్థి రవితేజ మూడవ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. కృషి, పట్టుదలకు మారుపేరుగా రవితేజ ఎదిగాడని సంతోష్ కుమార్, కపిల్ దేవ్, స్వప్న అభిప్రాయపడ్డారు. వేదిక్ మాథ్స్, అబాకస్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే తమ స్కూల్ విద్యార్థి జాతీయ స్థాయిలో రాణించడం తమ స్కూల్ కే గర్వకారణంగా ఉందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థుల్లో మేధాశక్తి ని పెంపొందించడానికి అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని డైరెక్టర్ బొద్ధం కపిల్ దేవ్ అభిప్రాయపడ్డారు. ఈ పోటీలు నేటి ఆధునిక ప్రపంచంలో విద్యార్థులను నిలదొక్కుకునేలా చేస్తాయని ఆయన పేర్కొన్నారు. 7.56 నిమిషాల్లోనే 50 ప్రశ్నలకు 50 సమాధానాలు ఇవ్వడం ద్వారా తమ విద్యార్థి రవితేజ సత్తా చాటాడని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బొద్ధం స్వప్న అభినందించారు. ఈ పోటీల్లో రాణించడానికి రవితేజను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు సింధు మరియు రవళిని ఆమె ప్రశంసించారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి




నారాయణపేట ,మార్చి 4,( నగర నిజం): ట్రాన్స్ ఫార్మర్ కి తగిలి ఒక ఎద్దు మృతిచెందిన సంఘటన ఉదయం 6 గంటలకు మరికల్ మండల కేంద్రంలో జరిగింది. బాధితుడు కొండేటి కిష్టన్న తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చెరువు దగ్గర ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు ప్రమాదావ శాత్తు ఎద్దు తగిలి విద్యుత్ షాక్ తో చనిపోయింది. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ. లక్ష రూపాయలు ఉంటుందని బాధితులు కిష్టన్న అన్నాడు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రభుత్వం రైతును ఆదుకోవాలని మరికల్ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

నగరనిజం

5 బుధవారం,మార్చి,2025

# అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి

- ఆరెస్టు అయిన అంగన్‌వాడీలను వెంటనే విడుదల చేయాలి
- సిఐటియు



నారాయణ పేట, మార్చి ,4, (నగరనిజం): గత 11 నెలలుగా పెండింగ్లో ఉన్న మినీ అంగన్వాడి ల ఏరియాస్ వేతనాలను విడుదల చేయాలనీ మరియు పెరిగిన వేతనాలను వెంటనే అమలు చేయాలని ప్రజా దర్బార్ హైదరాబాదులోని ప్రజావాణి లో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)అద్వర్యంలో మంగళ వారం రోజు వినతి పత్రం ఇవ్వడానికి బయలుదేరుతున్న మినీ అంగన్వాడి లను ప్రభుత్వం పోలీసుల చేత అక్రమ అరెస్టు పాల్పడుతోందని, మినీ అంగన్వాడీ ల తో పాటు మేయిన్ అంగన్వాడి లను కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తరలిస్తున్నారని హౌస్ అరెస్టులు చేస్తూ , అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలిస్తున్నారని అంగన్వాడీల పైన నిర్బంధ కాండను ఆపాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి ,సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం డిమాండ్ చేశారు మంగళవారం రోజు నారాయణపేట జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆరెస్తులకు పాల్పడుతున్నారని విమర్శించారు .కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ నిర్బంధ పాలనకు తెరతీస్తోందన్నారు. ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అంగన్వాడీలను అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి తప్ప ఆరెస్తులు చేసి పోలీస్ స్టేషన్లలో పెట్టడం, నిర్బంధాన్ని ప్రయోగించడం చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదన్నా సంగతి ప్రభుత్వము గ్రహించాలని కోరారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో, మద్దూరు, మరికల్, మక్తల్, ధన్వాడ తదితర మండలాల్లో అరెస్ట్ చేసిన అంగన్వాడీలను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి

- పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్




నారాయణపేట,మార్చి4, (నగరనిజం): జిల్లాలో ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 (144 సెక్షన్) అమలు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్..ఈ నెల 05 వ తేది నుండి 22 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని మరియు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి గారు ఒక ప్రకటనలో తెలిపారు.నారాయణపేట జిల్లాలో 16 పరీక్షా కేంద్రాలలో 8791 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 200 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

# గొల్లపల్లి కుర్దులో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారుల కోరడా

- సర్వే నంబర్లు 219,220 లోని అసైన్మెంట్ భూముల్లో అక్రమ నిర్మాణాలు
- నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు
- అసైన్మెంట్ భూముల్లో అక్రమ నిర్మాణాలను సహించేది లేదు - ఎమ్మార్వో రవీందర్ దత్







రాజేంద్రనగర్, మార్చి 4(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని గొల్లపల్లి కుర్దు వద్ద ప్రభుత్వ అసైన్మెంట్ భూముల్లో చేపట్టిన పలు అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. నిబంధనలకు విరుద్ధంగా అసైన్మెంట్ భూములను వేరే వ్యక్తులకు క్రయవిక్రయాలు జరిపిన నేపథ్యంలో అట్టి భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరిగిందని శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ ప్రకటించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి కుర్దు వద్ద సర్వే నంబర్లు 219,220 లో గతంలో ప్రభుత్వం పలు వడ్డెర కుటుంబాలకు బ్యాన్డెడ్ లేబర్ చట్టం కింద జీవనోపాధి నిమిత్తం వ్యవసాయ భూములను పంపిణీ చేసింది. అయితే జీవనోపాధి నిమిత్తం ప్రభుత్వం అసైన్మెంట్ చేసిన భూములను చట్ట ప్రకారం వేరే వ్యక్తులకు క్రయవిక్రయాలు చేయడానికి వీలు లేదు. అయితే లబ్ధిదారులు నిబంధనలకు విరుద్ధంగా తమకు ప్రభుత్వం అసైన్మెంట్ చేసిన భూములను వేరే వ్యక్తులకు విక్రయించారు. దీంతో అసైన్మెంట్ భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు అట్టి భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టారు. ఈ వ్యవహారంపై స్థానికుల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపారు. శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ ఆదేశాల మేరకు మంగళవారం నాడు రంగంలోకి దిగిన రెవెన్యూ సిబ్బంది... గొల్లపల్లి కుర్దు సర్వే నంబర్లు 219,220 లో చేపట్టిన పలు అక్రమ నిర్మాణాలను జేసీబీ ల సాయంతో కూల్చి వేశారు. గతంలో ప్రభుత్వం పలు వడ్డెర కుటుంబాలకు బ్యాండెడ్ లేబర్ కింద జీవనోపాధి కోసం వ్యవసాయ భూములను అసైన్మెంట్ చేయడం జరిగిందని శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ తెలిపారు. అయితే నిబంధనల ప్రకారం అట్టి భూములను సాగు చేసుకుని జీవనోపాధి పొందాలి తప్ప వేరే వ్యక్తులకు క్రయవిక్రయాలు జరపరాదని చెప్పారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులు అసైన్మెంట్ భూములను వేరే వ్యక్తులకు క్రయవిక్రయాలు జరిపినట్లుగా ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో అట్టి భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరిగిందని ఎమ్మార్వో రవీందర్ దత్ వెల్లడించారు. ప్రభుత్వ అసైన్మెంట్ భూముల్లో ఎక్కడైనా సరే అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# భారతీయ కిసంగసంఘ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ మాధవ్ రెడ్డి జెండా ఆవిష్కరణ



మొయినాబాద్,04(నగర నిజం): భారతీయ కిసాన్ సంగ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో జండా ఆవిష్కరణ జరిగినది భారతీయ కిసాన్ సంగ్ రైతుల సమస్యల గురించి నిరంతరం పోరాడుతున్నది ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా బికేస్ అధ్యక్షులు సామా మాధవ రెడ్డి గారు జిల్లా కార్యవర్గ సభ్యులు కార్యవర్గ సభ్యులు కనకామామిడి శంకర్ గారు తుమ్మాటి సుధాకర్ రెడ్డి గారు మొయినాబాద్ మండల్ ఉపాధ్యక్షులు రేసు భూపాల్ రెడ్డి గారు దుద్ది బసవరాజు గారు సభ్యులు వెంకట రెడ్డి గారు నారాయణ గారు పప్పోజిగూడ అధ్యక్షులు ఆగి రెడ్డి గారు చిలుకూరు అధ్యక్షులు టంగుటూరు శ్రీనివాస్ రెడ్డి గారు చిలుకూరు కార్యవర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి గారు అధ్యక్షుడు సామా రంగ రెడ్డి గారు కనకమామిడి అధ్యక్షుడు బొక్కి కాంత్ రెడ్డి గారు సజ్జన్పల్లి అధ్యక్షుడు నర్సింహారెడ్డి గారు వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శిలు కార్యవర్గ సభ్యులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తున్న పాత్రికేయులు

- దేవరకద్ర జర్నలిస్టుల సంఘం నూతన కమిటీకి సన్మానం చేసిన జీకేఆర్ పౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్



మార్చ్ 04(నగరనిజం ప్రతినిధి): సమాజంలో పాత్రికేయులు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ అన్నారు.మంగళవారం దేవరకద్ర మండల కేంద్రంలోని మిషన్ భగీరథ కార్యాలయం (పాత ఎంపీడీవో) ఆఫీస్ దగ్గర దేవరకద్ర, కౌకుంట్ల,జర్నలిస్టుల సంఘం నూతన కమిటీ నీ ఎన్నుకున్న సందర్భంగా వారిని ఘనంగా శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా కోన రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పాత్రికేయులు పనిచేస్తున్నారని అన్నారు.అందువల్ల పాత్రికేయుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండి,వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం దేవరకద్ర, కౌకుంట్ల,జర్నలిస్టుల సంఘం నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్,మండల అధ్యక్షులు రాజశేఖర్,ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి ఎల్లా స్వామి,ముఖ్య సలహాదారుడు శ్రీనివాసులు,కోశాధికారిగా ఎండి యాకుబ్,సభ్యులుగా రాజేందర్ గౌడ్,రఘువీర్,సంతోష్,షఫీ,లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించిన జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహొత్సవాలు



**నారాయణపేట,మార్చి 4 ,(నగరనిజం): నారం పేట జిల్లాలోని లింగంపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవత మంగళవారం కన్నుల వైభవంగా నిర్వహించారు. నాల్గవ మంగళవారం కావడం పట్ల వివిధ గ్రామాల నుండి జాతర మహొత్సవాలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. లింగంపల్లి గ్రామ స్టేజి నుండి గ్రామం వరకు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడం జరిగింది.**

# హావేళ్ళి ఘణపూర్ మండలంలో బిజెపి నాయకుల సంబారాలు





(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) మార్చి 04: మెదక్ జిల్లా హవేలి ఘన్పూర్ మండల కేంద్రంలో టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య విజయోత్సవం సందర్భంగా హవేలీ ఘనపూర్ మండల ప్రజానీకానికి టీచర్స్ ఓటర్ మహాశయులకు బిజెపి ప్రతి కార్యకర్తకి కృతజ్ఞత తెలియజేస్తూ విజయోత్సవ సంబరాలు ఘనపూర్ మండల శాఖ తరపున మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వదలపర్తి శ్రీనివాస్, జిల్లా నాయకులు వర్ల నవీన్ కుమార్, రంజిత్ రెడ్డి, కిసాన్ జిల్లా మోర్చా నాయకులు ఈశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్,ప్రభు, మండల ఉపాధ్యక్షులు నాయక్ వాడి బిక్షపతి బీజేవైఎం నాయకులు నిఖిల్,విష్ణువర్ధన్ రెడ్డి,బూత్ అధ్యక్షుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

- గ్రామసభల ద్వారానే పారదర్శకంగా ఎంపిక చేయాలి
- ఫించన్లు, రేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి జగన్
- రాయపోల్ లో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) సర్వే



ఇబ్రహీంపట్నం, మార్చి 4 ( నగరనిజం ) : అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.జగన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని రాయపోల్ గ్రామంలో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు పి.జగన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చిందన్నారు. కానీ వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. ఇల్లులేని పేదలకు ఇంటి స్థలంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి రాజకీయాలకు తావులేకుండా పారదర్శకంగా గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేయాలన్నారు. ఎంతో మంది పేదలు చాలి,చాలని ఇరుకు గదుల్లో సమస్యలతో సంసారం చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డుల జారీలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్యం చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వివిధ ప్రజా సమస్యలపై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుంచి 5 వ తేదీ వరకు సర్వేలు చేసి వచ్చిన సమస్యల పరిష్కారానికి ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చిందన్నారు. మార్చి 27న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే మహాధర్నాలో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రాయపోల్ మాజీ ఎంపీటీసీ నీరుడు బిక్షపతి, నాయకులు పెర్క యాదయ్య, అచ్చన రాములు, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి)మార్చి 04. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం చిత్రియాల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మంగళవారం నాడు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో చిత్రియాల్ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏడుపాయల మాజీ చేర్మెన్ బాలగౌడ్. మాజీ మార్కెట్ చేర్మెన్ వెంకట్రాంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధనరెడ్డి.తాజా మాజీ సర్పంచ్ లు జగన్ గురుమూర్తిగౌడ్, రాజయ్య లింగారెడ్డి,బద్రి మల్లేశం తాజా మాజీ ఎంపీటీసీ కుబేరుడు, చేర్మెన్ గుణిశెట్టి మల్లేశం నాయకులు వెంకటేశం, దుర్గయ్య,కిష్టా గౌడ్, సాయిరెడ్డి ఏడుకొండలు, మల్లేష్,నర్సింలు నాయకులు కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం : మార్చి 4, ( నగర నిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ లేప్రసీ కలనీ కి చెందిన పసలాది సైదమ్మ(70), ఇటీవల హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందారు. కాగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా అర కింటా బియ్యం అందజేసిన భూక్యా.సురేష్ నాయక్.అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.ఏళ్ల వేళలా వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి మున్సిపల్ నాయకులు కళ్లెం. శేశిరెడ్డి ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో బౌద్ధ స్తూపాన్ని సందర్శించిన బౌద్ధ భిక్షువులు



ఖమ్మం : మార్చి 4, ( నగర నిజం ప్రతినిధి):ఖమ్మం జిల్లా, నేలకొండపల్లిలో గల దక్షిణ భారత దేశంలో అతి పెద్ద బౌద్ధ స్థుపాన్ని మంగళవారం బౌద్ధ బిక్షువులు సందర్శించారు, బౌద్ధులపై దేశంలో రాజ్యాంగానికి విరుద్ధంగా జరుగుతున్న చర్యలను వారు ఖండించారు. ఈ సందర్భంగా బౌద్ధ భికు? సద్ధా రక్కిత, బికు? ప్రజ్ఞానంద మాట్లాడుతూ మహాబోధి మహావిహారా, బీహార్ రాష్ట్రంలోని బోధ్ గయలో ఉన్న ప్రాచీన బౌద్ధ స్థూపం, ప్రపంచంలోని బౌద్ధులకు పవిత్ర పుణ్యక్షేత్రం. 1949లో రూపొందించబడిన బీహార్ టెంపుల్ మేనేజ్‌మెంట్ యాక్ట్ బి.టి 1949 యాక్టు ప్రకారం, ఈ విహారాన్ని నిర్వహించేందుకు హిందూ, బౌద్ధ ప్రతినిధులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయబడింది. అయితే, ఇటీవల బౌద్ధ సమాజం నుండి ఈ చట్టాన్ని రద్దు చేసి, మహాబోధి మహావిహార నిర్వహణను పూర్తిగా బౌద్ధ భిక్షువులతో కూడిన కమిటీకి అప్పగించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుత కమిటీలో ఉన్న బ్రాహ్మణులను తొలగించి, బౌద్ధ క్షేత్రంలో జరుగుతున్న బ్రాహ్మణ పూజారుల క్రతువులను నిషేధించాలనే అభ్యర్థనలు వ్యక్తమవుతున్నాయి. ఇంకా, దేశంలోని ప్రాచీన బౌద్ధ కట్టడాలను పరిరక్షించి, ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని, మరియు స్థానిక బౌద్ధులను నిర్వహణలో భాగస్వామ్యం చేయాలని బౌద్ధ సమాజం కోరుకుంటోంది. ఈ చర్యలు బౌద్ధ సంప్రదాయాలను పరిరక్షించడంలో మరియు బౌద్ధ భిక్షువుల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడంలో సహాయపడతాయని భావిస్తున్నారు. ఈ డిమాండ్లు బౌద్ధ సమాజంలో పెరుగుతున్న చైతన్యాన్ని సూచిస్తున్నాయి. ప్రభుత్వం ఈ అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని, బౌద్ధ క్షేత్రాల నిర్వహణలో మార్పులు చేయడం ద్వారా బౌద్ధ సంప్రదాయాల పరిరక్షణకు తోడ్పడాలి. ఈ కార్యక్రమంలో బౌద్ధ ఉపాసకులు, వెంకట్, పగిడికత్తుల ఈదయ్య, మాదాసు వెంకన్న మొదలగువారు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశంలో హాజరైన పేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి



నారాయణపేట, మార్చి 4,( నగర నిజం):నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పేట జిల్లాలోని ధన్వాడ, దామరగిద్ద, మరికల్,మరియు నారాయణపేట మండలాలకు చెందిన ఐకేపీ అధికారులతో సమీక్ష సమావేశంలో నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డా,, చిట్టెం పర్ణిక రెడ్డి హాజరయ్యారు. ఆవేశంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాట్ల క్రమబద్ధీకరణపై 25% రాయితీ

- ప్రతి ఒక్కరు తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 4 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకున్నదని, ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి, క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.మంగళవారము సమీకృత కార్యాలయ సమావేశము హాలు నందు ఏం పి ఓ లు ,పంచాయతి సెక్రటరి ల తో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందని , అర్బన్, రూరల్, గ్రామా పంచాయతి లలో లే అవుట్ రేగులరైజేషన్ 25 % స్కీం పై అవగాహనా కలిపించుకొని , ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లేఔట్ లను క్రమబద్ధకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో సేకరించిన దరఖాస్తులు ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి, క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. మున్సిపల్ , కలెక్ట్రేట్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు. మండలం వారిగా పెండింగ్ ఉన్న వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, జాకీర్ అహమ్మద్, బలరం నాయక్, వెంకటయ్య, విక్రం సింహ రెడ్డి మున్సిపల్ కమీషనర్ లు , సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

- విద్యార్థులు సమయపాలన పాటించాలి
- జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్ శంకర్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ,మార్చి, 4, నగరనిజం : వికారాబాద్ జిల్లాలో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 5 నుండి ఇంటర్ పబ్లిక్ థియరీ పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ అన్నారు.ఈ పరీక్షలకు సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మార్చ్ 5 నుండి,ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మార్చ్ 6 నుండి ఇంటర్ పబ్లిక్ థియరీ ఎగ్జామ్స్ నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. కాగా ఇంటర్ మొదటి సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 6418మంది , ఒకేషనల్ విద్యార్థులు 1496మంది ఇంటర్ ద్వితీయ జనరల్ విద్యార్థులు 5589, ఒకేషనల్ విద్యార్థులు 1374 మంది ఈ పరీక్షలు వ్రాయనున్నారని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం లో జనరల్, ఒకేషనల్ కోర్సులలో మొత్తం 7914 మంది, ద్వితీయ సంవత్సరంలో జనరల్, ఒకేషనల్ కోర్సులలో మొత్తం 6963 మంది, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1562 మంది హాజరుకానున్నారని అన్నారు. కాగా జిల్లా వ్యాప్తంగా 29 థియరీ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అయితే వీటిలో 9 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పదకొండు పరీక్ష కేంద్రాలు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ కళాశాలల్లో నాలుగు , మైనారిటీ వెల్ఫేర్ జూనియర్ కళాశాలల్లో ఒకటి, తెలంగాణ రెసిడెన్షి యల్ జూనియర్ కళాశాల్లో ఒకటి ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ కళాశాలల్లో పన్నెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని,ఇంటర్ థియరీ పరీక్షలను తెలంగాణ ఇంటర్ బోర్డ్ నియమ, నిబంధనల ప్రకారం పకడ్బందీ గా నిర్వహిస్తామని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం లో తాగు నీటి సౌకర్యంతో పాటు మౌలిక వసతులు కల్పించామన్నారు.విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు . పరీక్షల నిర్వహణలో అందరూ అప్రమత్తం గా ఉండాలన్నారు.విద్యార్థులు ఉదయం 8.45 లోపు పరీక్ష కేంద్రానికి చేరుకునేలా విద్యార్థుల తల్లి దండ్రులు సహకరించాలన్నారు.విద్యార్థులను 9.05 నిముషాల వరకు పరీక్ష కేంద్రం లోనికి అనుమతిస్తామని అన్నారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం ఇన్విజిలేటర్లను కూడా నియమించి శిక్షణ ఇచ్చామని అన్నారు.

# సురంగల్లో శత సప్త చండీయాగం ఆదాయ పన్ను శాఖ మాజీ అధికారి రాములు మరియు కె. మల్లేష్ గౌడ్ దంపతులు నిర్వహించారు.



మొయినాబాద్ ,04 ( నగర నిజం) సురంగల్ గ్రామంలో చండీయాగం నిర్వహిస్తున్న పండితులు మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సురంగల్ గ్రామంలో పెద్ద చెరువు కట్ట మీద కట్టమైసమ్మ దేవాలయం పునఃప్రతిష్టాపన మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని పునఃప్రతిష్ఠాపన చేసి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడవ ఏడాదిలోనికి అడుగుపెట్టింది. అయితే మంగళవారం ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవం నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారికి అర్చన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు– వేదపండితులతో శత సప్త చండీయాగం నిర్వహించారు. అనంతరం మహిళలతో అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని కన్నుల విందుగా నిర్వహించారు. వార్షికోవత్సంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు. హోమం కార్యక్రమాన్ని ఆదాయ పన్ను శాఖ మాజీ అధికారి రాములు, కె మల్లేష్ గౌడ్ దంపతుల చేతులు మీదుగా నిర్వహించారు.కార్యక్రమంలో వ్యాపారవేత్త జైపాల్రెడ్డి, ఆలయ నిర్వాహకులు కె మల్లేష్ గౌడ్, జి నర్సింహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ ఏ లావాణ్యభాస్కరాచారి, మాజీ ఎంపీటిసి ఈగ రమాదేవిరవీందర్రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గడ్డం అంజిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు గడ్డం వెంకట్రెడ్డి, నిర్దుల మహేందర్రెడ్డి, మల్లేష్,మైసయ్య, జి మహేందర్రెడ్డి, సీనియర్ నాయకులు కొంగరి నర్సింహ్మారెడ్డి, పెద్ద వెంకట్రెడ్డి, ఈగ రవీందర్రెడ్డి, పోతుల ప్రభుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్‌కే ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉద్యోగాల కొరకు దరఖాస్తు

- జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుస్ సుభాన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 4 నగర నిజం : వై ఎస్ కె ఇన్ఫోటెక్ ప్రవేట్ లిమిటెడ్ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ ఒక ప్రకటన తెలిపారు.జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు మార్చ్ 06 గురువారం ఉదయము 10:30 గంటలకు " జాబ్ మేళా " ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వై ఎస్ కె ఇన్ఫోటెక్ ప్రవేట్ లిమిటెడ్ లో సుమారు 200 అసెంబ్లింగ్ అసిస్టెంట్ ,ఆపరేటర్స్ పోస్టులు ఉన్నాయని వీటికి కనీస వయస్సు 18 సంవత్సరాలు నిండిన అబ్బాయిలు, అమ్మాయిలు అందరూ అర్హులని ఆయన తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి అంతకంటే ఎక్కువ (పాస్ లేదా ఫెయిల్), విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లా లో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించబడును అని ఆయన అన్నారు.ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# తపస్ ఆధ్వర్యంలో మల్క కొమురయ్య విజయోత్సవ సంబరం



నారాయణపేట,మార్చి 4,( నగర నిజం ):నిజమాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య విజయం సాధించడం పట్ల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం విజయోత్సవ సంబరం నిర్వహించింది. వీర సావర్కర్ చౌరస్తాలోటపాకాయలు కాల్చి, డిఈవో కార్యాలయం వద్ద డిఓ గోవిందరాజులతోపాటు ఉపాధ్యాయులకు మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహ, నాయకులు గురునాథ్ రెడ్డి, లక్ష్మణ్, రవికుమార్, శ్రీనివాస్,,చిన్న నరసింహ, శ్రీనాథ్,మధుసూదన్, విశ్వేశ్వర్, లకన్, భాస్కర్, విష్ణు, తిరుపతి నాయక్, ప్రవీణ్, నర్సప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.



# అస్మిత మహిళల రోయింగ్ లీగ్ 2025 విజేతలను అభినందించిన స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి




హైదరాబాద్ ,మార్చి 4, (నగరనిజంన్యూస్) అండర్ 19 విభాగంలో గత మూడురోజులుగా కొనసాగుతున్న అస్మిత మహిళల రోయింగ్ లీగ్ 2025 పోటీలలో హైదరాబాద్ క్వీన్స్ ఓవరాల్ ట్రోఫీని గెలుచుకుంది. అండర్ 23 విభాగంలో కొచ్చిన్ క్వీన్స్ ఓవరాల్ ట్రోఫీని గెలుచుకుంది. రెండు వయసుల కలిపి కొచ్చిన్ క్వీన్స్ ఓవరాల్‌గా మొదటి స్థానంలో నిలిచింది హైదరాబాద్ క్వీన్స్ రెండో స్థానంలో నిలిచింది. ఈరోజు జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్పోర్ట్స్ అథారిటీ ఎండి శ్రీమతి సోనీ బాలాదేవి విజేతలకు మెడల్స్ అందజేశారు. రోయింగ్ లీగ్ పోటీలను దిగ్విజయంగానిర్వహించిన ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇస్మాయిల్ బేగ్ ను ఆమె అభినందించారు. రోయింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు రాజేశ్వరి దేవి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సంఘసేవకుడు వరప్రసాద్ సేవలు చిరస్మరణీయం

- సంస్కరణ సభ లో వక్తలు



హైదరాబాద్ మార్చి 4 (నగరనిజం న్యూ స్) క్రీ.శే. డాక్టర్ ఈశ్వరాచారి, సుశీల దంపతుల ఏక్కైక పుత్రుడు ప్రముఖ సంఘసేవకుడు, విద్యావేత్త దేసోజు వెంకట వరప్రసాద్(51) సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని బి.ఎస్.ఎఫ్. విశ్రాంత ఉద్యోగి కోల్లూజు గోవిందాచారి అన్నారు. కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దిల్సుక్ నగర్ లోని ప్రగతినగర్ కమ్యూనిటీ హాల్లో వెంకట వరప్రసాద్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బావలు గోవిందాచారి, ఎ. శ్రీనివాస్, అక్కలు అరుణాశ్రీ, ఉమశ్రీ, కరుణాశ్రీ, జయశ్రీ, పద్మశ్రీతో పాటు కుల బంధువులు పి.దేవేంద్రాచారి, పోతులూరుచారి, మల్లయ్యచారి, గోవిందమ్మ, యాదమ్మ, చింతోజు శ్రవణ్ కుమార్, కిరణ్కుమార్, సందీప్, రమేశ్, సురేశ్, మణెమ్మ, రుక్మిణి, రోజా, రోజారాణి, కె. సునీల్, స్నేహితులు, అభిమానులు పాల్గొని వెంకట వరప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. సహాయ, సహాకారాలు అందించడంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైన ముందుకు వెలుతూ పలువురి చేత ప్రశంశాలు అందుకున్న వ్యక్తి వెంకట వరప్రసాద్ అని వక్తలు కొనియాడారు

# టెక్స్ అకాడమీచే ఉచిత కంప్యూటర్ కోర్సులు

- కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 4 నగర నిజం :క్రాంతి డిగ్రీ కాలేజ్ లో టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో బి.ఎస్.సి,బి.కాం,బి.బి.ఎ విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి డిగ్రీ విభాగాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఉచిత ఆన్లైన్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించింది. పరీక్షలో విజయం సాధించిన వారికి ఉచిత కంప్యూటర్ కోర్సులను అందించనున్నారు.అయితే ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు క్రాంతి డిగ్రీ కాలేజ్ చైర్మన్ టి భాస్కర్ రావు , టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలియ జేసారు.ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు క్రాంతి డిగ్రీ కాలేజ్ అకాడెమిక్ డైరెక్టర్ బి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఉచిత స్కాలర్షిప్ పరీక్ష,కోర్సులు, ప్లేస్మెంట్ అందించే డ్రైవ్లు విద్యార్థుల ప్రకాశవంతమైన కెరీర్కు ఖచ్చితంగా సహాయపడతాయని అన్నారు.ప్రిన్సిపాల్ ఎస్. ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నో విజయాలుజిసాధించవచ్చన్నారు.బి. శ్రీకాంత్ - ప్లేస్మెంట్ ఆఫీసర్ మాట్లాడుతూ ఉచిత స్కాలర్షిప్ పరీక్ష లో విజయం సాధించిన తన్మయీ స్ఫూర్తి, వాసుదేవకు జ్ఞాపికను జ్ఞాపికను అందించి , ఈ సదావకాశాన్ని వినియోగించుకొని జీవితం లో ఉన్నతా శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు.కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ఉచిత స్కాలర్షిప్ పరీక్ష లో విజయం సాధించిన వారికి,కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని, టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. తారా,రాజేష్ ,అధ్యాపకులు క్రాంతి డిగ్రీ కాలేజ్ సిబ్బంది,మహేందర్, భవాని, ఈశ్వరి, శివ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్‌సిబిసి సభ్యులను తక్షణమే నియమించాలి

- జాతీయ ఓబిసి మేధో వేదిక అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ డిమాండ్



హైదరాబాద్ మార్చ్ 4 (నగరనిజం న్యూస్ ) జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్(ఎన్‌సిబిసి) సజావుగా సాగేందుకు వైస్ చైర్మన్ మరియు మరో ముగ్గురు సభ్యులను తక్షణమే నియమించాలని రాహుల్ గాంధీ చేసిన డిమాండ్‌ను అమలుచేయాలని జాతీయ మేధో వేదిక అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ నేడొక ప్రకటనలో డిమాండ్ చేశారు.జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ (ఎన్‌సిబిసి)లో కోరం లేదని, వందలాది ఒబిసి సంస్థలు కేంద్ర ప్రభుత్వానికి అనేక డిమాండ్లు చేసిన తర్వాత కూడా గత 3 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వేలాది గ్రీవెన్స్‌ల పట్ల ఎటువంటి కార్యాచరణ లేదని గత కొన్నేళ్లుగా తాను అనేక వార్తాపత్రికలలో పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఎన్‌సిబిసి ద్వారా ఏ ఒక్క ఫిర్యాదు కూడాపరిష్కరించబడలేదని, బీసీలుగా పిలుచుకునే ప్రధాని మోదీ పాలనలో వెనుకబడిన వర్గాల భారతీయుల గతి ఇదిఅని దీనిని చూసి సిగ్గు పడాలన్నారు.

# పీవీ ఎన్ ఆర్ పై అగ్నికి ఆహుతి అయిన కారు

- కారులో చెలరేగిన మంటలు
- డ్రైవర్ కిందకు దూకేయడంతో తప్పిన ప్రాణాపాయం
- పిల్లర్ నెంబర్ 211 వద్ద ఘటన





రాజేంద్రనగర్, మార్చి 4(నగరనిజం ప్రతినిధి): వేసవి తాపానికి ముందే వాహనాల్లో అగ్గిరాజు కుంటోంది. హఠాత్తుగా చెలరేగుతున్న మంటలకు వాహనాలు కాలి బూడిదవుతున్నాయి. మరోవైపు తరచూ వాహనాల్లో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటుండడంతో వేసవికాలంలో వాహనాల్లో ప్రయాణించాలంటేనే వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. ఇటీవల హైదరాబాదులోని అంబర్పేట ఫ్లైఓవర్ పై జరిగిన కారు అగ్నిప్రమాద ఘటనను మర్చిపోకముందే తాజాగా రాజేంద్రనగర్ పరిధి లోని పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్ వే పై ఓ కారు అగ్నికి ఆహుతి కావడం కలకలం రేపింది. కలకలం రేపిన ఈ ఘటన రాజేంద్రనగర్ పరిధిలో మంగళవారం నాడు చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.... ఏపీ 28 డివి 3696 నెంబర్ గల మారుతి కారు పీవీ ఎక్స్ప్రెస్ వే పై మెహదీపట్నం నుండి శంషాబాద్ వైపు బయలుదేరింది. అయితే కారు రాజేంద్రనగర్ పరిధిలోని పిల్లర్ నంబర్ 211 వద్దకు రాగానే ఒకసారిగా కారు ఇంజన్ లో మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన డ్రైవర్ కిందకు దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. క్షణాల వ్యవధిలో మంటల దాటికి కారు అగ్నికి ఆహుతి అయ్యింది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు ఫైర్ సిబ్బందిని రప్పించి మంటలను ఆర్పి వేయించారు.పీవీ ఎక్స్ప్రెస్ వే పై ఈ అగ్ని ప్రమాదం ఘటనతో ప్రయాణికులు బెంబేలెత్తిపోయారు.మరోవైపుజిఅగ్ని ప్రమాదం ఘటన నేపథ్యంలో పీవీ ఎక్స్ ప్రెస్ పై కొద్దిసేపు భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. షార్ట్ సర్క్యూట్ నేపథ్యంలోనే అగ్నిప్రమాదం జరిగినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులు వ్యక్తిగత ఆర్థిక స్వాతంత్ర్యానికి డబ్బు నిర్వహణ, బడ్జెట్, ఆర్థిక నిర్ణయం సాధనాలు

- హైదరాబాద్లో విశ్వం ఎడుటెక్ 18 వ స్కిల్ కార్నివాల్ లో డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ

హైదరాబాద్ : మార్చ్ 4 ( నగరనిజం న్యూస్ ) : యన్ఈపి 2020 లో భాగంగా ఫైనాన్షియల్ లిటరసీ %ఆ% ఎంటర్ప్రెన్యూర్షిప్ ప్రోగ్రామ్ ను విశ్వం ఎడుటెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభించింది. ఈ ప్రోగ్రామ్ ను మాజీ పబ్లిక్ అడ్మినిస్ట్రేటర్ మరియు లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకుడు అధ్యక్షుడు డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ (ఐఎఎస్), ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎంపిక ప్రక్రియ యొక్క వివిధ కఠినమైన దశల ద్వారా వెళ్ళిన తరువాత, ఐదు రాష్ట్రాలలో 7,000 పాఠశాలల నుండి 300 మంది విద్యార్థులు ఈ జాతీయ స్థాయి పోటీకి అర్హత సాధించారు, ఇందులో అబాకస్, వేద గణిత మరియు స్పెల్లింగ్ బీ ఉన్నాయి. ఈ ఎంపిక ప్రక్రియలో పాఠశాల స్థాయిలో 5 లక్షల మంది విద్యార్థులు, జిల్లా స్థాయిలో జిల్లాకు దాదాపు 800 మంది విద్యార్థులు, రాష్ట్ర స్థాయిలో రాష్ట్రానికి 800 మంది విద్యార్థులు ఉన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ మాట్లాడుతూ "డబ్బు నిర్వహణ, బడ్జెట్ మరియు ఆర్థిక నిర్ణయం తీసుకోవడాన్ని అర్థం చేసుకోవడం ద్వారా, విద్యార్థులు వ్యక్తిగత ఆర్థిక స్వాతంత్ర్యానికి అవసరమైన సాధనాలను పొందుతారు. ఈ కార్యక్రమం వ్యవస్థాపక ఆలోచనను ప్రోత్సహిస్తుంది, సృజనాత్మకత, సమస్య పరిష్కార-భవిష్యత్ కెరీర్ విజయానికి అమూల్యమైన క్లిష్టమైన నైపుణ్యాలు మరియు ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది " అని డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ చెప్పారు. "విశ్వం ఎడుటెక్ జాతీయ విజేతలను విదేశాలలో ప్రయాణించడానికి మరియు అంతర్జాతీయ అబాకస్ పోటీలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తుంది, వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి వారికి ప్రపంచ వేదికను అందిస్తుంది" అని విశ్వం ఎడుటెక్ యొక్క చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హరి చరణ్ అన్నారు.మాజీ పబ్లిక్ అడ్మినిస్ట్రేటర్ మరియు లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకుడు అధ్యక్షుడు డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ (ఐఎఎస్), కోలాసాని తులసి విష్ణు ప్రసాద్, నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలయన్స్ (నిసా) మరియు ప్రెసిడెంట్ , అప్పుస్మా వైస్ ప్రెసిడెంట్, మరియు 75 ఏళ్ల శ్రీ రమ పాఠశాలగా నడుస్తున్న మూడవ తరం విద్యావేత్త, ఈ భావనలను చిన్న వయస్సులోనే పరిచయం చేయడం (క్లాస్ 5 నుండి ప్రారంభమవుతుంది) విద్యార్థులకు బాధ్యతాయుతమైన ఆర్థిక ప్రవర్తనకు దృఢమైన పునాదిని స్థాపించడంలో సహాయపడుతుంది, వారి జీవితమంతా సమాచార నిర్ణయాలు తీసుకోవడానికి వారిని శక్తివంతం చేస్తుందన్నారు. మిస్టర్ తులసి విష్ణు ప్రసాద్ కోలాసాని, భారతదేశంలోని అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం కె-12 విద్యార్థులలో వ్యవస్థాపక మనస్తత్వాన్ని పెంపొందిస్తుంది. నేటి వేగవంతమైన మరియు ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో, విద్యార్థులను ఆర్థికంగా అక్షరాస్యులుగా, వ్యవస్థాపకంగా మరియు దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వాన్ని సాధించగల సామర్థ్యం ఉన్న విద్యార్థులను సిద్ధం చేయడంలో ప్రోగ్రామ్ యొక్క కీలక పాత్రను."ఈ కార్యక్రమం పాఠశాలల దృష్టిలో ఉన్న ఆచరణాత్మక సవాళ్లతో అభివృద్ధి చేయబడింది, ఇది ఉపాధ్యాయ శిక్షణ, ప్రశ్న పత్రాలకు మద్దతు మరియు విజయవంతమైన అమలును నిర్ధారించడానికి ఇతర వనరులను కలిగి ఉన్న సమగ్ర విధానాన్ని కలిగి ఉంది" అని ఆయన చెప్పారు.

# విద్యశాఖకు మంత్రి లేని రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం: మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 4 నగరనిజం: వికారాబాద్ జిల్లా కేంద్రంలో కొత్తగడి గురుకుల పాఠశాలలో టీచర్ల వేధింపులు భరించలేక 10వ తరగతి విద్యార్థిని ఆత్మహత్యయత్నానికి యత్నించింది. తరచూ టీచర్ వేధింపులతో మనోవేదనకు గురైన తబిత అనే విద్యార్థిని పాఠశాల మొదటి అంతస్తు నుంచి దూకడంతో ఎడమ కాలుకు ఫ్రాక్చర్ అయ్యింది. అలాగే నవాబుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 250 మందికిపైగా విద్యార్థినులు ఉన్నారు. ఇక్కడ ఫిబ్రవరి 24వ తేదీన నలుగురిని ఎలుకలు కరువగా 27వ తేదీన మరో నలుగురిని కరిచాయి. విద్యార్థినుల సంఖ్యకు తగినట్లుగా పాఠశాలలో స్థలం లేకపోవడంతో ఇరుకు గదుల్లో నిద్రిస్తున్న విద్యార్థినులను ఎలుకలు కరిచాయి.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్పందించారు.రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు సర్వసాధారణమయ్యాయని ఆయన అన్నారు.ఒక వసతి గృహంలో విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం అంటే అక్కడ ఉన్న పరిస్థితి మనం అర్థం చేసుకోవచ్చు, ఇలాంటి సంఘటనలు మిగతా విద్యార్థుల మీద తీవ్ర ప్రభావం చూపిస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. తరచూ విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం వార్తలు వినిపిస్తూనే ఉన్నా ప్రభుత్వ వసతి గృహాల్లో ఎప్పటికప్పుడు విద్యార్థుల మానసిక స్థితిని గమనించడానికి, సరైన సమయంలో సరైన దిశా నిర్దేశం చేయడానికి కౌన్సిలర్లను నియమించి కౌన్సిలింగ్ ఇప్పిస్తే ఇలాంటి సంఘటనలు దాదాపు అరికట్ట వచ్చని గుర్తు చేశారు.రాష్ట్రంలో కల్తీ లేని ఆహారం కోసం విద్యార్థులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం అన్నారు.కొన్ని ప్రదేశాల్లోని వసతి గృహాల్లో పిల్లలు పాములు, తేళ్లు, ఎలుకల కాటుకు గురవుతూనే ఉన్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వం అని మండిపడ్డారు. అన్నం కోసం కిలోమీటర్ల దూరం నడుస్తున్నా విద్యార్థులు.ఇలాంటి ఎన్ని సంఘటనలు చూసినా ప్రభుత్వంలో చలనం మాత్రం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పలు హాస్టల్ లలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు ఆసుపత్రి పాలైన ఘటన లాంటి ఎన్నో సంఘటనలు మళ్లీ మళ్లీ జరుగుతూనే ఉన్నాయన్నారు.ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బిఆర్ఎస్ నాయకులు ఎన్ని సార్లు విద్యార్థుల సమస్యలను లేవనెత్తిన విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ప్రభుత్వానికి ఎన్నిసార్లు పిల్లల సమస్యల మీద తమ గోడు వినిపించినా పట్టించుకోని విద్యాశాఖ అని అన్నారు.పత్రికలు మరియు మీడియా ఎన్నిసార్లు విద్యార్థుల సమస్యలపై గళం వినిపించినా స్పందించలేని ప్రభుత్వం పై మండిపడ్డారు.ఈ ప్రభుత్వంపై దున్నపోతు మీద వర్షం పడినట్లే వ్యవహరిస్తున్నారన్నారు.ప్రస్తుతం విద్యా వ్యవస్థలో పర్యవేక్షణ లోపించిందని ఆవేదన చెందారు.విద్యార్థినులను ఇబ్బంది పెడుతున్న కొంతమంది ఉపాధ్యాయులపై చర్యలు ఏవి? అని గుర్తు చేశారు.రాష్ట్రంలో వరుసగా ఇలాంటి ఎన్ని ఘటనలు జరిగిన, ఎంత మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా ఈ ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రంలో విద్యావ్యవస్థ మొత్తం నిర్వీర్యం అయిపోతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇకనైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి విద్యార్థుల మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రధాన ప్రతిపక్షంగా వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా హెచ్చరిస్తున్నానన్నారు.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్ను సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు మెదక్ జిల్లాలో విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళిక

- మెదక్ జిల్లా అధికారులతో సమీక్షించిన విద్యుత్తు శాఖ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి సమ్మర్ యాక్షన్ ప్లాన్.



మెదక్ బ్యూరో/ నగర నిజం: సమ్మర్ యాక్షన్ ప్లాన్ను సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలుమెదక్ జిల్లాలో విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళిక మెదక్ జిల్లా అధికారులతో సమీక్షించిన విద్యుత్తు శాఖ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులకు ప్రస్తుత వేసవి కాలంలో రెప్పపాటు కూడా విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగకుండా... నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళు న్నట్లు అందుకు అధికారుల బృందం ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసిందని విద్యుత్తు శాఖ మెదక్ రూరల్ జోన్ చీఫ్ ఇంజనీర్ యు.బాలస్వామి అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా విద్యుత్తు సర్కిల్ (ఎస్ఈ) కార్యాలయంలో జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని డీఈలు, ఏడీఈలు, ఏఈలతో సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా చీఫ్ ఇంజనీర్ బాలస్వామి ప్రత్యేకంగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ బాలస్వామి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి కాలంలో విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా...రెప్పపాటు కూడా విద్యుత్తు సరఫరాలో ఇబ్బంది తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని అందుకు అధికారులు, సిబ్బంది పకడ్బందీగా పక్కా ప్రణాళిక రూపొందించారని తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్కు సంబంధించి మెదక్ జిల్లా వ్యాప్తంగా జిల్లా స్థాయి అధికారుల నుంచి మొదలుకొని గ్రామంలోని ప్రతి ఒక్క సిబ్బందికి ఇప్పటికే అన్ని రకాల ఆదేశాలు జారీ చేయగా అందుకు అనుగుణంగా వారు సైతం ప్రణాళిక బద్దంగా వారి విధులను నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. దీంతో పాటు ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలోని విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. దీనికై ఇప్పటికే రూ.2 కోట్ల వ్యయంతో పాతూరు విద్యుత్తు సబ్స్టేషన్లో కొత్తగా 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ను (పీటీఆర్), ర్యాలమడుగు విద్యుత్తు సబ్స్టేషన్లో 3.5 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ల (పీటీఆర్)లను ప్రారంభించడం జరిగిందని బాలస్వామి వివరించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ఇప్పటి వరకు ఉన్న కొద్దిపాటి విద్యుత్తు సమస్యలు సైతం తీరుతాయని తెలిపారు. మెదక్ జిల్లాలోని మరికొన్ని సబ్స్టేషన్లలో గతంలో విద్యుత్తు వినియోగాన్ని... ప్రస్తుత వేసవి కాలంలో విద్యుత్తు వినియోగాన్ని అంచనా వేసినట్లు.. అందుకు అవసరమైతే సబ్స్టేషన్లలో సరిపడా విద్యుత్తు అందించే పవర్ ట్రాన్స్ఫార్మర్లను (పీటీఆర్)లను ఏర్పాటు చేసేందుకు కూడా అవసరమైన చర్యలు తీసుకుంటామని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని సబ్స్టేషన్ల ద్వారా పూర్తి స్థాయిలో విద్యుత్తు అందించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ విషయంలో జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది సమ్మర్ యాక్షన్ ప్లాన్లో సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణంలో, మెదక్ మండలంలోని బాలానగర్లో నూతనంగా విద్యుత్తు సబ్స్టేషన్లను నిర్మించడంతో ముమ్మందు ఎక్కడ కూడా విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు తలెత్తవని అందుకుఅవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు జిల్లాకు అవసరమైన అదనపు విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు, పీటీఆర్లు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి తెలిపారు. దీంతో పాటు జిల్లాలో విద్యుత్తు సామాగ్రి స్టోర్స్ కూడా అతి త్వరలోనే రానుందని దీంతో ఏమైనా సమస్యలు, అవసరమైన విద్యుత్తు సామాగ్రి ఉంటే దూర ప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడ నుంచే తీసుకోవడానికి వీలుంటుందని అన్నారు. మెదక్ జిల్లాలో నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్తు అందచేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహిస్తున్నారని... ప్రస్తుత వేసవి కాలంలో మూడు నెలల పాటు వర్షాకాలంలో కూడా అధికారులు, సిబ్బంది విద్యుత్తు వినియోగదారులకు, రైతులకు అందరికీ అందుబాటులో ఉండి సేవలందించాలని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి సూచించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మెదక్ విద్యుత్తు శాఖ జిల్లా సూపరింటెడెంట్ శంకర్తో పాటు జిల్లాలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (డీఈలు) చాంద్పాషా, గరుత్మంతరాజు, శ్రీనివాసరావు, ఏడీఈలు మోహన్బాబు, ఆయా మండలాల ఏఈలు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

5 బుధవారం,మార్చి,2025

# ఘనంగా  త్రిశక్తి దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు

• ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో





గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మార్చి ,4,(నగరనిజం): మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ త్రిశక్తి దేవాలయం, శ్రీ మహంకాళి, శ్రీ పెద్దమ్మతల్లి, శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా కొనసాగుతున్నాయి, ఈ సందర్భంగా పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ, ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ లో త్రిశక్తి ఆలయం ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో జల నివాసం, ధాన్య నివాసం, హోమం, మహిళలు జలకదువలు, మంగళ హారతులతో మరియు ముదిరాజ్ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు ముక్తిని పొందగలరని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రొట్టెల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కదుల్లదేవేందర్, కోశాధికారి శ్రీరామ్ కృష్ణ , ప్రధాన కార్యదర్శి కదుల్లఎల్లేషం, సంయుక్త కార్యదర్శి ఎల్ల శ్రీనివాస్, కార్యదర్శి బెదర మైన మల్లేశం, మాజీ ఎంపీటీసీ పూదరి రాజలింగం ముదిరాజ్, ఎల్ల మల్లేశం, కాటు కళ్యాణ్, కాటు చిన్న రాజు, కాటు ప్రవీణ్, కాటు రాజేష్ ,కదుల్ల నరేష్, పుదరి ప్రవీణ్, కదుల్ల అశోక్, గడ్డం విష్ణు, కదుల్ల భిక్షపతి, రొట్టెల రవీందర్ ప్రేజ్ఞాపూర్  తిమ్మక్ పల్లి ముదిరాజ్ సంఘ కార్య వర్గ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.


# సమ్మక్క, సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు

• ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి
• శాశ్వత ప్రాతిపదికన పనులు మొదలు పెట్టండి
• ఎకో టూరిజం పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలి
• టైగర్ రిజర్వ్ ప్రాంతాలకు దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించాలి
• పురాతన దేవాలయాలు పునరుద్ధరించాలి
• గిరిజన రైతులు, అటవీశాఖ, ఉద్యాన శాఖల అధికారుల మధ్య సమన్వయానికి  సంబంధిత శాఖలతో సమావేశం
• పనులు పెద్ద ఎత్తున చేపట్టండి, ఉపాధి హామీ పథకాన్ని వినియోగించండి
• ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండా సురేఖ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 4 నగర నిజం :సమ్మక్క, సారలమ్మ జాతర గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండ సురేఖ అధికారులకు సూచించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశంలో భాగంగా దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖల సమావేశం నిర్వహించారు. వందల కోట్ల రూపాయల తో చేపడుతున్న పనులు భవిష్యత్తులోనూ ఉపయోగపడేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలంటే ఇప్పటినుంచే అధికారులు అందుకు సంబంధించిన కసరత్తు ప్రారంభించాలని తెలిపారు. రాష్ట్రంలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలు ఉన్నందున దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం, మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అర్బన్ పార్కులను అభివృద్ధి చేయడం ద్వారా ఐటీ ఉద్యోగులు వారాంతాల్లో సేద తీరేందుకు ఉపకరిస్తాయని తెలిపారు. టైగర్ రిజర్వ్ ప్రాంతాలు, అర్బన్ పార్కులు అభివృద్ధి చేసుకోవడం ద్వారా శాఖలకు ఆలయం సమకూరుతుందని తెలిపారు. పురాతన దేవాలయాలను పునరుద్ధరించే పనులను ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ చేపట్టాలని  డిప్యూటీ సీఎం సూచించారు. దేవాలయాల  ద్వారా ప్రజల్లో భక్తి భావన పెరుగుతుంది, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చేయూతగా ఉంటుందని తెలిపారు. ప్రజల్లో భక్తి భావన పెంపొందితే క్రమశిక్షణకు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు.  రాష్ట్రంలోని ఆరు ప్రధాన దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ల రూపకల్పనపై మంత్రులు చర్చించారు.అటవీ హక్కు చట్టం ద్వారా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చాం వారు సాగు చేసుకుంటున్నా నేపథ్యంలో అటవీ శాఖ తో సమన్వయం లేకపోవడం మూలంగా కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నట్టు గుర్తించాం. గిరిజన రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు, వివిధ పంటల సాగుతో అటవీ విస్తీర్ణాన్ని పెంచుకోవడం, సోలార్ విద్యుత్ ద్వారా గిరిజన రైతులు పంపుసెట్ల వినియోగం వంటి కార్యక్రమాల పై చర్చించేందుకు కొద్దిరోజుల్లోనే అటవీ, గిరిజన, ఉద్యాన, వ్యవసాయ, ఇంధన శాఖల అధికారులతో ఒక సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.  పనులు పెద్ద సంఖ్యలో చేపట్టి పచ్చదనాన్ని కాపాడాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకొని చెక్ డ్యాములు, ఇతర పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు. హైదరాబాద్ మహానగరం తో పాటు పరిసరాల్లో 59 అర్బన్ పార్కులు ఉన్నాయి, ఒత్తిడిలో జీవించే నగర ప్రజలు ఉపశమనం పొందేందుకు వీటిని అభివృద్ధి చేయాలని.. అర్బన్ పార్క్ ల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలి, విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించాలని సూచించారు. చిన్న చిన్న మొక్కలు కాకుండా రెండున్నర అడుగుల ఎత్తుకు తగ్గకుండా ఉన్న మొక్కలను నాటడం ద్వారా ఎక్కువ సంఖ్యలో బతికే అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీం, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రమా అయ్యర్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్‌ను కలిసిన త్రిబుల్ అర్ భూ నిర్వాసితులు




చౌటుప్పల్ మార్చ్ 4 (నగర నిజం) : చౌటుప్పల్ ,గజ్వేల్, బోనగిరి త్రిబుల్ ఆర్ భూనిర్వాసిత రైతులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె లక్ష్మణ్ ను కలిసి నార్త్ సైడ్ అలైన్మెంట్ ని సౌత్ సైడ్ లాగా 28 కిలోమీటర్ల నుంచి 40 కిలోమీటర్లు మార్చాలని,నార్త్ సైడ్ అలైన్మెంట్లో సుమారుగా 113 గ్రామాలలో 1904 హెక్టార్ల భూమి అనగా 4705 ఎకరాల భూమి ప్రస్తుతం రింగ్ రోడ్ల దగ్గర భూములు పెంచుతూ 6000 ఎకరాలు తీసుకుంటున్నారు లో 94% భూ సేకరణ అయిపోయిందని తప్పుడు సమాచారం కేంద్రానికి ఎన్ హెచ్ ఏ ఐ కి ఇచ్చారని, కనీసం 20% కూడా భూసేకరణ జరగలేదని అన్నారు.డాక్టర్ కే లక్ష్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిన డీపీఅర్లో చాలా తప్పులు ఉన్నాయని, త్రిబుల్ ఆర్ నార్త్ సైడ్ అలైన్మెంట్ని రీ సర్వే చేయాలనీ కేంద్ర ప్రభుత్వము, ఎన్హెచ్ఎఐ లు సూచించాయని అన్నారు. తదుపరి ఎంపి  మాట్లాడుతూ త్రిపుల్ ఆర్ అలైన్మెంట్ నీ చౌటుప్పల్ ,బోనగిరి, గజ్వేల్ ,తూప్రాన్, సంగారెడ్డి ల వద్ద ఔటర్ రింగ్ రోడ్డు ఓ అర్ అర్ నుండి 25-28 కిలోమీటర్లు తీసుకోవడం వలన ముఖ్యంగా మున్సిపల్ ప్రాంతాలు, హెచ్ఎండి లేఅవుట్లు 2-3 భాగాలుగా విడిపోతున్నాయని ఈ ప్రాంతాలలో ఎకరాకి 2-5 కోట్ల విలువగలన భూములు, గజానికి 20వేల రూపాయలు గల ప్లాట్లు , ఇండ్లు  త్రిబుల్ ఆర్ లో పోతున్నవన,త్రిపుల్ ఆర్ అలైన్మెంట్ ని 40 కిలోమీటర్లకు తీసుకుపోవడం వలన గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో పాటు ప్రభుత్వానికి నష్టపరిహారం, బాధితుల సంఖ్య  కూడా తగ్గుతుందన్నారు.గత రెండు సంవత్సరాల నుంచి నార్త్ సైడ్ త్రిపుల్ ఆర్ అలైన్మెంట్నీ మార్చాలని రైతుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ,ఉద్యమాలు,వినతి పత్రాలు ఇస్తున్నప్పటికిని,నిరసనలు లేనీ సౌత్ సైడు అలైన్మెంట్ ని 28 కిలోమీటర్ల నుంచి 40-50  కిలోమీటర్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ నాయకుల భూములను కాపాడడానికి మార్చిందనీ,కానీ గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నార్త్ సైడ్ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ నీ ఎన్నికల సందర్భంగా ప్రియాంక గాంధీ గారిచే అలైన్మెంట్ మారిపిస్తానని మాట ఇచ్చి గెలిచిన తర్వాత ఎందుకు ముఖం చాటేస్తున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేనీ పరిస్థితిని పక్కదారి పట్టించడానికి కేంద్రానికి ఆశాస్త్రీయమైన తప్పులతో కూడిన డిపిఆర్ని పంపించి కేంద్రం అప్రూవల్ ఇస్తలేదని, బిజెపి మంత్రులు అడ్డుపడుతున్నారని కేంద్రం పైన బురద జల్లె ప్రయత్నం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆపి నార్త్ సైడ్ త్రిపుల్ అలైన్మెంట్ ని శాస్త్రీయంగా రి సర్వే చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిబుల్ ఆర్ భూ నిర్వాసిత ఐక్యవేదిక రైతు నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, దబ్బేటి రాములు గౌడ్,మరుపాక లింగం గౌడ్ జాల వెంకటేష్ యాదవ్, బోరం ప్రకాష్ రెడ్డి,సందగల మల్లేష్ గౌడ్, జాల శ్రీశైలం యాదవ్, జాల నరసింహ యాదవ్, గుండెబోయిన వేణు యాదవ్, బల్కే మధు,నాగవెల్లి దశరథ గౌడ్, జనార్దన్ రెడ్డి,మెట్టు సుధాకర్ రెడ్డి, వల్లూరి భోగయ్య, గుండు శ్రీశైలం, గజ్వేల్ రైతులు జోసెఫ్, శ్రీనివాస్,బాల మల్లయ్య,కార్తీక్ ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

• నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్



ఖమ్మం : మార్చి 4, ( నగర  నిజం ప్రతినిధి ): నేలకొండపల్లి  నేటి నుండి ఈనెల 20 తారీకు వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ బాలికల ఆశ్రమ జూనియర్ కాలేజ్ అనంతనగర్ నందు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పరీక్షా పరిసరాలలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాలలో 200 మీటర్ల లోపు ఎటువంటి జిరాక్స్ సెంటర్లు కిరాణా షాపులు వేరే ఇతర షాపులు తెరవకూడదని నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు నిర్వహించే ప్రాంతాలలో విద్యార్థులు తప్ప ఇతరులు తిరగకూడదని ప్రాంతాలలో ఎటువంటి శబ్ద కాలుష్యం చేయరాదని పరీక్ష ప్రారంభ సమయంలో గానీ పూర్తయిన తర్వాత విద్యార్థులు తప్ప వేరే వారు ప్రవేశములకు అనుమతులు లేవని ఒకవేళ నిబంధనలు ఉల్లంఘించి విద్యార్థులకు అసౌకర్యం కల్పించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

# మార్చి 10న హైదరాబాదులో మరో మిలియన్ మార్చ్

• తెలంగాణ ఉద్యమకారుల జేఏసి ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య



ఖమ్మం : మార్చి 4, ( నగర నిజంప్రతినిధి ):దశాబ్దాల కళ కోట్లాది మంది ప్రజల ఆకాంక్షల మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సకల జనులు పాల్గొని మిలియన్ మార్చ్ తలపెట్టి  సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ఉద్యమకారులకు గత దశాబ్ద కాలం నుండి జరుగుతున్న అన్యాయాలపై నిరసనగా ఈ నెల10న హైదరాబాదులో మరో మిలియన్ మార్చ్ ని నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి  బత్తుల సోమయ్య ప్రకటించారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మండల ఆటో నగర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ తెలంగాణ అంటేనే ప్రత్యేక అసత్వ ప్రతీక నిజాం కాలంలోనే తెలంగాణ అస్తిత్వ పోరాటం ముల్కీ నాన్  ముల్కీ రూపంలో అంకురించిందని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తెలంగాణ పౌరుషం తెలంగాణ అస్తిత్వం కు నిదర్శనమని తెలిపారు. ఇలాంటి తెలంగాణ పౌరులు అన్యాయాలు అక్రమాలు వివక్షతను ఏ మాత్రం సహించరని అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వలస పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి విజయవంతమైందని పేర్కొన్నారు. నీళ్లు  నిధులు విధులు  అన్ని దోపిడీకి గురై న తీరు రైతుల ఆత్మహత్యలు ఆకలి చావులు పాలమూరు వలసలు లేని పసి కందుల విక్రయాలు జరగని నిరుద్యోగుల ఆక్రందనలు వినిపించని ఓపెన్ కాస్ట్ ల కాష్టాలు కనిపించని అడవుల అన్యాక్రాంతం చెరువుల కబ్జా వనరుల తరలింపు లాండ్ సాండ్ డ్ర గ్స్ మాఫియా లు లేని విద్యా వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించే మన సామాజిక తెలంగాణలో మన నీళ్లు మన నిధులు మన విధులు కోసంమే కాకుండా విద్యా వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించే మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు వేలాది మంది రక్త తర్పణం చేశారని తెలిపారు. 1969 లో తొలి తెలంగాణ ఉద్యమం ఆమరణ నిరాహార దీక్షతో ప్రారంభమైందని ఆనాడు జరిగిన ఉద్యమంలో  369 మంది మలిదశ ఉద్యమంలో 1200 మంది చేసిన త్యాగాల పునాదులపై ఏర్పడ్డ మిగులు  తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చడం జరిగిందన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఉద్యమాల ఫలితంగా రాష్ట్రాన్ని సామాజిక తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దకుండా భౌతిక తెలంగాణగా మార్చి అదే బంగారు తెలంగాణగా మభ్యపెడుతూ ఒకనాటి ఉద్యమ నాయకుడిగా ఉన్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే ఒక నియంత వలె అప్రజాస్వామిక విధానాలతో గడిల నుండి దొరలు పాలించిన విధంగా ఫామ్ హౌస్ నుండి పాలిస్తూ ఉద్యమకారులను అణగదొక్కి ఉద్యమ ద్రోహులను అందలం ఎక్కించిన కేసిఆర్ కు తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు.కేసిఆర్ చేసిన తప్పులు తాము చేయమని తమ మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఒకటిన్నర సంవత్సరం గడిచిపోయిన అమలు చేయకపోవడం దారుణం అన్నారు.కేసిఆర్ వలే తాము కూడా మాటల గారడితో మభ్యపెడుతూ పాలన సాగించ వచ్చని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నట్లుగా ఉందని విమర్శించారు.ఇప్పటికే దశాబ్ద కాలం నుండి తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు తమ డిమాండ్లు నెరవేరుస్తారని ఎదురుచూస్తూ విసిగిపోయారని ఇక ఎదురు చూడటం ఉండదని ఇక ఎదురు తిరగడమేనన్నారు. పోలీసులు తుపాకులు ఎదురొడ్డి ముందుకు సాగుతూ జై తెలంగాణ అంటూ అమరవీరుల స్ఫూర్తితో మొత్తం ఉమ్మడి ఆంధ్ర పదేశ్ పికటిల్లే నినాదాలతో  2011 మార్చి 10న హైదరాబాద్ మహానగరంలోని నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన మిలియన్ మార్చ్ తెలంగాణ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయింది అని గుర్తు చేశారు. ఈ మార్చి 10 న మరోసారి మరో మిలీనియం మార్చ్ కు తెలంగాణ అమరవీరుల జాయింట్ యక్షన్ కమిటీ సిద్ధమైందని ఈ  మరో మిలియన్ మార్చ్ లో తెలంగాణ వాదులంతా రాజకీయాల కతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చేలా చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు గుంటి పుల్లయ్య తీగలరా ములు అంబాలా రామారావు తునికిపాటి చారి వాడితీయ రాజేష్ పాలకుర్తి కృష్ణ ఫకృద్దీన్ మందడి వెంకటేశ్వర్లు అశోక్ సింగ్ బొల్లికొండ పాపయ్య ఊళ్ళోజు వెంకన్న కుర్రి ముత్తయ్య రామాంజనేయులు కుక్క సత్యం లక్ష్మి కాంతమ్మ ఉల్లంగి పద్మ నేలపట్ల వీరబాబు రామస్వామి అంజయ్య పెదపాక విజయ్ కుమార్ ఉపేందర్ కొంచర్ల గురవయ్య కర్ణ పుల్లయ్య అంగిడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కట్నం వేధింపులకు యువతీ ఆత్మహత్య



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 4 నగర నిజం  : వికారాబాద్ జిల్లా కు చెందిన వివాహిత యువతి హైదరాబాద్ నగరంలో ఆత్మహత్య చేసుకుంది.ఉన్నత చదువులు చదివి సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ ఏర్పడిన పరిచయం ప్రేమగా మారిన జంట ప్రేమించి, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు.పెళ్లయిన ఆరు నెలలు గడవకముందే ఇద్దరి మధ్య తరచూ గొడవలు ప్రారంభమై తీవ్ర మనస్థాపానికి గురైన భార్య ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం వికారాబాద్ జిల్లా, తోర్ మామిడి కమలాపురం ప్రాంతానికి చెందిన దేవిక (25) పుణేలో ఎంబిఏ పూర్తి చేసి నగరంలోని ఓ సాఫ్ట్ వేర్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నది. ఐఐటి ఖరగ్ పూర్ లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన మంచిర్యాలకు చెందిన సద్గుర్తి సతీష్ చంద్ర కూడా దేవిక పనిచేస్తున్న సాఫ్ట్ వేర్ సంస్థలోనే ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. ఒకే కార్యాలయం కావడంతో దేవిక, సతీష్ చంద్రల మధ్య పరిచయం ఏర్పడి, ప్రేమగా మారడంతో ఇద్దరు పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇరువైపుల పెద్దలను ఒప్పించి గత ఆగస్టు 23వ తేదీన గోవాలో వైభవంగా వివాహం చేసుకున్నారు.వివాహం అనంతరం భార్య, భర్తలు రాయదుర్గం పరిధిలోని ప్రశాంతిహిల్స్ లో కాపురం పెట్టారు. పళ్లున కొద్దిరోజులకే భార్య, భర్తల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ మధ్య కాలంలో ఇద్దరి మధ్య తరచూ గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఇదే క్రమంలో ఆదివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో దేవిక, సతీష్ చంద్రలు ఇంట్లో గొడవ పడ్డారు. దీంతో మనస్థాపానికి గురైన దేవిక తన గదిలోకి వెళ్లి లోపలి నుంచి గడియ పెట్టుకుంది. శతీష్ చంద్ర సైతం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి అర్ధరాత్రి 12 గంటల తరువాత తిరిగి వచ్చాడు.అప్పటికీ దేవిక గది తలుపులు పెట్టి ఉండడంతో తలుపు తట్టి చూడగా, లోపలి నుంచి గడియపెట్టి ఉండడంతో నిద్రపోయిందని భావించి తనగదిలోకి వెళ్లి నిద్రపోయాడు. తెల్లవారు జామున లేచిన సతీష్ చంద్ర మరోసారి దేవిక గది తలుపుతట్టినా స్పందించలేదు. ఉదయం పనిమనిషి వచ్చి తలుపుకొట్టినా దేవిక తలుపు తీయలేదు. మరోవైపు ఉదయం 10 గంటలకు దేవిక ఆఫీసుకు వెళ్లాల్సి ఉండగా, అప్పటికీ తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చిన సతీష్ చంద్ర గది తలుపులు బద్దలుకొట్టి చూడగా, గదిలో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని కనిపించింది.స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు మృతురాలి తల్లి రామలక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా కట్నం కోసం తరచూ శతీష్ చంద్ర వేదించడంతోనే తన కుమార్తె మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లి పోలీసులకు పిద్యాదు చేసింది. భర్త పై కేసు నమోదు చేసిన పోలీసులు.

# సీసీ రోడ్డు పనులు  ప్రారంభం



**నారాయణపేట,మార్చి 4, (నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని కోయిలకొండ మండలంలోని లింగాల్చేడ్ గ్రామ పంచాయతీ తాండలో ఎన్ఆర్ఈ జిఎస్ నిధుల ద్వారా రూ,6 లక్షల రూపాయలతో సీసీ రోడ్డును ప్రారంభించిన కోయిలకొండ మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు.అంతే కాకుండా సీసీ రోడ్డుతో పాటు తాండకు బీటీ రోడ్డు మంజూరు చేసిన నారాయణ పేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి ప్రత్యేకంగా తాండ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.**

నగరనిజం



# ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తాం

- నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట,మార్చి 4( నగర నిజం):నారాయణపేట నియోజకవర్గం లోని కోయిలకొండ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో 60 మంది లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి ఆధ్వర్యం లో మంగళవారం హాజరై ప్రారంభించడం జరిగింది.కోయిలకొండ మండలంలోని 23 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేయడం జరిగింది.మల్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మద్దెల వాగుపై ఎస్. డి.ఎఫ్ నిధులు రూ.రెండు కోట్ల 50 లక్షల తో నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది..ఈ కార్యక్రమంలో మండల వివిధ శాఖ అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు,యూత్ కాంగ్రెస్ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మోత్కులగూడ గ్రామంలో దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రూ.50,000 విరాళం





షాద్నగర్ ప్రతినిధి మార్చి 4 నగర నిజం నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో నూతనంగా ప్రతిష్టిస్తున్న దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ రూ. 50,000 విరాళంగా అందజేశారు. ఇట్టి విరాళాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకుల చేత అందజేశారు. గ్రామంలో నూతనంగా ప్రతిష్ట చేస్తున్న శ్రీ వీరాంజనేయ స్వామి, వినాయక విగ్రహ ప్రతిష్టాపనకు, ధ్వజస్తంభ ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ 50,000 రూపాయలను విరాళంగా ఇవ్వడం హర్షదాయకమని గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం నుంచి గురువారం వరకు గ్రామంలోని దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు ఉంటాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. చివరి రెండు రోజులపాటు దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం, భజన కళాకారుల చేత భజన కీర్తనల ఆలాపన వంటి ప్రత్యేక దైవ కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరూ భాగస్వాములై స్వామి వారి తీర్థ ప్రసాదాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జట్ట రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేట జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు సత్య యాదవ్ కు ఘన సన్మానం



**నారాయణపేట,మార్చి 4, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మరికల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నూతనంగా ఎన్నుకోబడిన నారాయణపేట జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ గారికి మరికల్ మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్ గారికి జిల్లా కౌన్సిల్ మెంబర్ తిరుపతిరెడ్డి గారికి మరికల్ మండల మాజీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి గారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్ గారు జిల్లా ఉపాధ్యక్షులు డోకుర్ తిరుపతి రెడ్డి గారు వివిధ మోర్చాల అధ్యక్షులు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.**

# ఇంటర్ హాల్ టికెట్ ఇవ్వకుంటే ఆందోళన తప్పదు

- బిఆర్ఎస్వి నేత అశ్వంత్ కుమార్ హెచ్చరిక
- తెలంగాణ/ కూకట్పల్లి: ఇంటర్మీడియట్ విద్యార్థులు



కూకట్పల్లి మార్చ్ 04,(నగర నిజం ప్రతినిధి నగేష్) పరీక్షల సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాయకుండా హాల్ టికెట్ ఇవ్వట్లేదు అనే సమాచారం మేరకు సోమవారం బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు అశ్వంత్ కుమార్ స్థానిక బి ఆర్ స్వి నాయకుల తో కలిసి వివిధ కార్పొరేట్, ప్రవేట్ కళాశాలల యజమాన్యాలను కలిసారు. హాల్ టికెట్స్ ఇవ్వని పలు విద్యార్థులకు దగ్గరుండి హాల్ టికెట్లు ఇవ్వాలని సంస్థ యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేసి ఇప్పించారు. ఈ సందర్భంగా అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ, ఏ ఒక్క విద్యార్థికి హాల్ టికెట్ ఆపకుండా ప్రతి ఒక్కరికి ఇవ్వాల్సిందిగా యజమాన్యాలకు విన్నవించారు. ఫీజుల కోసం హాల్ టికెట్లు ఆపకుండా విద్యార్థుల కు సహకరించాలని, లేని పక్షంలో కళాశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు తప్పవని ప్రవే ట్, కార్పొరేట్ జూనియర్ కళాశాల యజమాన్యాలను హెచ్చరించారు.

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సెల్ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు ఆదేశించారు.



మెదక్ బ్యూరో /నగర నిజం:మార్చి, 03 మంగళవారం మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం నుండి సెల్ కాన్ఫరెన్స్ ద్వారా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో పాల్గొనే అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాలలో సీనియర్ పర్యవేక్షకులు, శాఖ అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు అదేవిధంగా సిట్టింగ్స్ స్క్వాడ్ కూడా నియమించమన్నారు. . విద్యార్థుల సౌకర్యార్థం ఆయా సమయాల్లో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు, పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, వైద్య శిబిరం ఏర్పాటు వంటివి చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను బిఐఈ లింకు ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సెల్ ఫోన్లు గాని ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గాని పరీక్ష కేంద్రాలలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్ష సమయాల్లో సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించడం జరుగుతుందన్నారు.పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసే విధంగా అన్ని విధాల ఏర్పాట్లు చేపట్టామన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు...

- మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్
- బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్.తాజామాజీ సర్పంచ్ చందాయి పేట.



మెదక్ బ్యూరో/నగర నిజం: చెగుంట: రేపటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే మెదక్ జిల్లా విద్యార్థిని, విద్యార్థులకు తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గారు ఆల్ ది బెస్ట్ చెప్పారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మ తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

# ఫార్మా భూములు రైతులకు తిరిగి ఇవ్వాలి

- లేదంటే ఫార్మా భూ భాధితులతో కలిసి ఉద్యమిస్తాం
- సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ
- మేడిపల్లిలో ఫార్మా భూ బాధితులతో సమావేశం




ఇబ్రహీంపట్నం, మార్చి 4 ( నగరనిజం ) : ఫార్మాసిటీ కోసం రైతుల ఆమోదం లేకుండా స్వీకరించే భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర సీపీఐ(ఎం) కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో ఫార్మా భూ బాధిత రైతులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు... ఫార్మా భూ సేకరణ 2016లో దాదాపు 19300 ఎకరాలు తీసుకున్నారన్నారు. పట్టా భూమికి రూ.12, లక్షలు, అసెంటెడ్ భూమికి రూ.7 లక్షల 45 వేల రూపాయలు మాత్రమే ఇచ్చి రైతులను మోసం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులందరికీ మూడింతలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుబంధు, రైతుబీమా, రైతు రుణమాఫీ చేయాలని అన్నారు. ఎన్నిక ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫార్మాసిటీని రద్దు చేస్తామని చెప్పి, ఇప్పుడు గ్రీన్ సిటీ ఫోర్త్ సిటీ అని మాయమాటలు చెబుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ఫార్మా రైతులకు అండగా నిలవాలని కోరారు. లేని యెడల భూ భాధిత రైతులందరిని చైతన్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, పాదయాత్ర కార్యక్రమాలు ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శ ఆల్లంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు, పెరుమండ్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, ఆల్లంపల్లి జంగయ్య, చందునాయక్, మండల కమిటీ సభ్యులు దంతుక పెద్దయ్య, కావలి జగన్, పిరటి వెంకటయ్య, తావునాయక్, లాజర్, విప్లవ్ కుమార్, బాలరాజు, సీపీఎం మేడిపల్లి గ్రామ శాఖ కార్యదర్శిలు ఆల్లంపల్లి యాదయ్య, భూషణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



మెదక్ బ్యూరో/ నగర నిజం: ఈరోజు ఉదయం కుటుంబ సమేతంగా కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి దర్శనానికి రాగా జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధ, గజ్వేల్ ఆర్డిఓ చంద్రకళ వేరువేరుగా పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అలాగే ప్రభుత్వ లాంఛనాల ప్రకారం పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. తదుపరి శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకుని పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జగదేవ్పూర్ మండలంలోని కొండపోచమ్మ ఆలయాన్ని చేరి కొండపోచమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్ల కురుమలు గవర్నర్ గారిని సన్మానించారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

- పరీక్షల వేళ ఒత్తిడిని, భయాన్ని అధిగమించాలి
- ఇంటర్ విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ నేత సికిందర్ రెడ్డి సూచన



ఇబ్రహీంపట్నం, మార్చి 4 ( నగరనిజం ) : ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షల్లో అత్యున్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేదిరే సికిందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ ఒక మెట్టు లాంటిదని అన్నారు. విద్యార్థులకు నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ బోర్డు ఎగ్జామ్స్ లో సత్ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. నిర్ణీత సమయంలో ఎలాంటి ఒత్తిడి, ఆందోళనలకు గురి కాకుండా ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే చక్కటి తరుణమిదని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులై విజయకేతనం ఎగురవేయాలన్నదే తమ అభిమతమని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి మెరుగైన ఫలితాల్ని సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆయన సూచించారు. విద్యార్థులు 30 నిమిషాల ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడీ, భయం లేకుండా ప్రశాంతంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు రాయాలని విద్యార్థులకు ఆయన సూచించారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆయన ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# పాపన్నపేట్ పోలీస్ స్టేషన్ లో బంగారం చోరీపై మీడియా సమావేశం: ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్.



మెదక్ బ్యూరో /నగర నిజం: ఏడుపాయలు: 03.03.2025 రాత్రి సమయంలో ఎడుపాయల దేవస్థానం పరిసరాలలో పాపన్నపేట్ పోలీసులి నైట్ పట్రోలింగ్ చేస్తుండగా, ఒక ఆటోలో అనుమానాస్పదంగా కూర్చొన్న కొందరు వ్యక్తులను గమనించగ. పోలీసులను చూసిన వెంటనే వారు పారిపోవడానికి ప్రయత్నించగా, వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న అట్టి వ్యక్తులను విచారించగా, వారు ఎడుపాయల దేవస్థానం పరిసరాలలో భక్తులు నిద్రిస్తున్న సమయంలో షెడ్లలోకి వెళ్లి బంగారు అభరణాలు దొంగిలించారని అంగీకరించారు. వారి ఒప్పుకోలు ప్రకారం, పాపన్నపేట్ పోలీసు వారు, వారిని అరెస్ట్ చేసి 5 దొంగతనం కేసులను విజయవంతంగా చేధించారు.

- కేసులలోని నేరస్తులు:

వడ్డె యాదయ్య ఏ ద్యారంగుల యాదగిరి (29), కల్లు కట్టేవాడు, రంగంపేట గ్రామం
మక్కని నవీన్ (25), ఆటో డ్రైవర్, శివ్వంపేట గ్రామం
ఉప్పు సాయి కుమార్ (20), కూలీ, శివ్వంపేట గ్రామం
ఆలకుంట నరేష్ ఏ మక్కని నరేష్ (30), కూలీ, శివ్వంపేట గ్రామం
మక్కని పవన్ (26), కూలీ, శివ్వంపేట గ్రామం
వడ్డె శ్రీకాంత్ (23), ఆటో డ్రైవర్, శివ్వంపేట గ్రామం
వడ్డె నర్సిములు (23), స్టోన్ కట్టర్, చిన్న గణపూర్ గ్రామం




ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రతి ఒక్కరూ సంగారెడ్డి రూరల్, హత్నూర, కౌడిపల్లి, కుల్చారం, శంకరంపేట, అల్లాదుర్గ్, కొండాపూర్, పుల్కల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ చోరీల కేసుల్లో నిందితులుగా ఉన్నారు.మెదక్ జిల్లా ఎడుపాయల దేవస్థానం పరిసరాల్లో జరిగిన దొంగతన కేసుల విచారణను ప్రసన్నకుమార్ మెదక్ ఆద్వర్యములో విజయవంతంగా చేదించినందుకు పాపన్నపేట పోలీస్ స్టేషన్ యస్ ఐ శ్రీనివాస్ గౌడ్ మరియు సిబ్బందికి, సంఘటనను వేగంగా గుర్తించి, విచారణను సమర్థంగా నడిపించినందుకు మెదక్ రూరల్ సి ఐ రాజశేకర్ రెడ్డి కి, నిందితుల ఆచూకీ, వారి క్రిమినల్ రికార్డుల పరిశీలనలో కీలక పాత్ర పోషించినందుకు ఇన్స్పెక్టర్ రాజారెడ్డి కి, మరియు సాంకేతిక ఆధారాల ద్వారా కేసును ఛేదించడంలో సహకరించినందుకు.సెల్ బృందాలకు మెదక్ జిల్లా గౌరవ అభినందనలు తెలియజేశారు."పోలీసు బృందం చూపిన చొరవ, ప్రొఫెషనలిజం మరియు సమర్థత ప్రశంసనీయమైనది. న్యాయ పరంగా నిందితులపై కఠిన చర్యలు తీసుకొని, భక్తులకు రక్షణ కల్పించేందుకు మరింత కృషి చేయాలి." అని తెలిపారు

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# శంషాబాద్ లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్






రాజేంద్రనగర్, మార్చి 4(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందులో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు పలువురు రాజకీయ నేతలు పాల్గొన్నారు. శంషాబాద్ మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ నేత శంషుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సురేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మహమ్మద్ జహంగీర్ ఖాన్, వై కుమార్, ఉప్పునుంతల అజయ్, మాజీ కోఆప్షన్ సభ్యులు అస్లాం, జి వై ప్రభాకర్, మాజీ ఎంపిటిసి రఫిక్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జహంగీర్, హఫీజ్ బాయ్, అజార్ భాయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య




- మృతుడి స్నేహితులంత అమ్మాయి ఇంటి వద్ద భారీ ధర్నా
- మాజీ సర్పంచ్ వత్తుల అనిత శ్రీనివాస్ హామితో ఒప్పుకున్న స్నేహితులు
- ప్రశాంతంగా అంత్యక్రియలు పూర్తి ఊపిరి పీల్చుకున్న పోలీసులు

మహేశ్వరం మార్చ్ 04 (నగరనిజం)కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది కందుకూరు సిఐ కె సీతారాం తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిమామిడి గ్రామానికి చెందిన రేవెళ్ళే రాకేష్ (23) అదే గ్రామానికి చెందిన ఓ యువతితో ప్రేమ వ్యవహారం కొనసాగింది ఇంతలోనే ఆ అమ్మాయి నీతో మాట్లాడాను అని చెప్పడంతో సోమవారం రాత్రి తన గదిలోకి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం అబ్బాయి లేవకపోవడంతో అనుమానం వచ్చిన తండ్రి మృతుడి గదిలోకి వెళ్లి చూడగా అబ్బాయి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చిందని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మంగళవారం సాయంత్రం పోస్టుమార్టం పూర్తిగా కుటుంబ సభ్యులు గ్రామానికి తీసుకురావడంతొ అంత్యక్రియలకు వచ్చిన మృతుడి స్నేహితులందరు మృతదేహాన్ని గ్రామంలోని అమ్మాయి ఇంటి వద్దకు తీసుకెళ్లి భారీగా ధర్నా చేయడంతో గ్రామ మాజీ సర్పంచ్ వత్తుల అనిత శ్రీనివాస్ గ్రామ పెద్దలు రేవెల్లే సాలయ్య అల్వాల శేఖర్, పాపగళ్ళ యాదయ్య తదితరులు కలిసి మృతుడి స్నేహితులతో మాట్లాడి మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇవ్వడంతో యువత శాంతించారు. గ్రామ పెద్దల హామీతో అంతక్రియలు ప్రశాంతంగా నిర్వహించడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

NN NEWS
నగరనిజం

# ఎమ్మెల్యేను కలిసిన తెలంగాణ ఉద్యమకారులు

- తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వేడుకోలు
- ఉద్యమకారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం, మార్చి 4 ( నగరనిజం ) : ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని తమ యొక్క నివాసంలో టీయూఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి నేతృత్వంలో తెలంగాణ ఉద్యమకారులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రత్యేక రాష్ట్రం కోసం వీరోచితంగా పోరాడిన ఉద్యమకారులకు ఇంటి స్థలాలను వెంటనే చూపాలంటూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి లేఖ రాశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి ఎంతోమంది నాయకులు వెన్నుదన్నుగా నిలిచి, తమ ఆస్తులను సైతం పోగొట్టుకున్నారన్నారని, అలాంటివారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని, ఇళ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చినట్టు టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉద్యమకారులు డబ్బికార్ శ్రీనివాస్, బోసుపల్లి వీరేశ్‌కుమార్, నారాయణరెడ్డి, నక్క జంగయ్య గౌడ్, దుగ్గని శ్యామల, మహేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

- పరీక్షల వేళ ఒత్తిడిని, భయాన్ని అధిగమించాలి
- నేటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలు
- నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ వర్త్యవత్ రాజూనాయక్



ఇబ్రహీంపట్నం, మార్చి 4 ( నగరనిజం) : ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షల్లో అత్యున్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ వర్త్యవత్ రాజూనాయక్ ఆకాంక్షించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ ఒక మెట్టు లాంటిదని అన్నారు. విద్యార్థులకు నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ బోర్డు ఎగ్జామ్స్ లో సత్ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. నిర్ణీత సమయంలో ఎలాంటి ఒత్తిడి, ఆందోళనలకు గురి కాకుండా ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే చక్కటి తరుణమిదని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులై విజయకేతనం ఎగురవేయాలన్నదే తమ అభిమతమని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి మెరుగైన ఫలితాల్ని సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆయన సూచించారు. విద్యార్థులు 30 నిమిషాల ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడీ, భయం లేకుండా ప్రశాంతంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు రాయాలని విద్యార్థులకు ఆయన సూచించారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆయన ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# శ్రీ ఇందు కళాశాలలో విగ్యన్ వైభవ్ 2 కే 25 కార్యక్రమం



ఇబ్రహీంపట్నం, మార్చి 4 ( నగరనిజం ) : నేషనల్ సైన్స్ డే సందర్భంగా డీఆర్డీఓ, ఏఎస్ఐ, కేఐవైఈ ఫౌండేషన్ కలిసి విగ్యన్ వైభవ్ 2 కే 25 కార్యక్రమం ఘనంగా మొదలుపెట్టారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని శ్రీ ఇందు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు ఆర్గనైజ్ చేశారు. అందులో ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ ఈ.పరశు రామ్, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ గా చంటి నేలతల్లి, సాయి సృజన్ లకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాత్ సింగ్ చేతుల మీదగా చిరు పురస్కారం అందుకున్నారు. దానితో పాటు కాలేజ్ నుండి డీఆర్డీఓ కండక్ట్ చేసిన ప్రాజెక్ట్ ఎక్స్పోలో శ్రీ ఇందు కాలేజ్ విద్యార్థులు వాళ్ల ఆవిష్కరణలు ప్రదర్శించారు. అందులో ఎక్సబిషన్ లో శ్రీ ఇందు కళాశాల విద్యార్థులు రెండవ స్థానం సాధించారు. శ్రీ ఇందు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చైర్మన్ ఆర్.వెంకట్ రావ్ వచ్చిన చిరు పురస్కారాన్ని అభినందిస్తూ విద్యార్థులను ప్రోత్సాహించారు. భవిష్యత్తులో ఇలాంటి పురస్కారాలు మరిన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ప్రోత్సహించిన వారిలో శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాల ఏఓ యాదగిరి రావు, తదితరులున్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..




**షాద్నగర్ ప్రతినిధి మార్చి 4 నగర నిజం కొత్తూరు మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులైన 11 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అందించారు పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తూ అదుకుంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, గూడూరు మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్దాపూర్ శేఖర్ రెడ్డి, చేగుర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల శివశంకర్, పెంద్లిమడుగు సిద్ధ గౌడ్, మెడికల్ షాప్ కుర్ర రవి నాయక్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.**



# తెలంగాణ రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షురాలిగా

## దాసరి శ్రీలత రెడ్డి నియామకం



నాగోల్/నగరనిజం : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, తెలంగాణ రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు నాగోల్‌లోని పీఎంఆర్ కన్వెన్షన్ హాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు మహిళా నాయకులు, సంఘ సభ్యులు, ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షురాలిగా దాసరి శ్రీలత రెడ్డి నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, తనను ఈ స్థాయికి తీసుకువచ్చిన తెలంగాణ రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు నూకల పద్మా రెడ్డికి, కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సాధికారత కోసం అసోసియేషన్ చేస్తున్న కృషిని కొనియాడారు. తన పదవిని నిబద్ధతతో నిర్వహిస్తూ, ముఖ్యంగా పేద మరియు అవసరమైన రెడ్డి మహిళలకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా సాధికారత, విద్య, ఉపాధి అవకాశాలపై అనేక అంశాలను చర్చించారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని, ఒకరికి ఒకరు అండగా నిలవాలని స్పష్టం చేశారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విజయ రెడ్డి, రజిత రెడ్డి, తరుణ రెడ్డి, స్వప్న రెడ్డి, పద్మా రెడ్డి, సుజాత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తీగపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద బోర్ వేయించిన

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి



షాద్‌నగర్/నగరనిజం: తీగపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సొంత నిధులతో రూ.50,000/- వ్యయంతో బోర్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులు అందరూ పాల్గొని తమ సహాయ సహకారాలను అందించారు. గ్రామ పెద్దలు మెండే కృష్ణయ్య యాదవ్, జొల్లు శ్రీరాములు, చిర్ర రాములు, సమూర్తి శేఖర్, చిటికెల నర్సింలు, మరవోణి ఆంజనేయులు, చిర్ర పాపయ్య, మరవోణి శ్రీశైలం, జొళ్ళు చెంద్రయ్య, మైసగాళ్ల నరసింహ, చిర్ర జంగయ్య, దేపల్లి బాలరాజ్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై ఆశీర్వాదములు అందజేశారు. గ్రామాభివృద్ధికి ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదు



నాగోల్/నగరనిజం : ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదని అది ప్రతి వ్యక్తిలో ఉంటుందని దాన్ని వెలికి తీయడమే పాఠశాలల కర్తవ్యం అని దానికి వేదిక సైన్స్ ఫెయిర్ అని హరిహర గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ సూరం రామ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్ చివరి రోజు జరిగిన వేడుకలలో వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థికి ప్రతిభ ఉంటుందని దానిని వెలికితీయడానికి పాఠశాలలో ఉపాధ్యాయులు కృషి చేయాలని అదేవిధంగా విద్యార్థులు కూడా ఇలాంటి వైజ్ఞానిక మేళలో పాల్గొని వారి ప్రతిభ నిరూపించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా వారిని ఆ దిశగా ప్రోత్సహించాలని ఇలాంటి సైన్స్ వేర్ ను వేదికగా చేసుకొని వారిలోని ప్రతిభను వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా తీసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సూరం మమతా రెడ్డి మాట్లాడుతూ... పాఠశాలలో ఉపాధ్యాయుల బాధ్యత ఎంత ఉంటుందో ఇంటి వద్ద తల్లిదండ్రుల బాధ్యత కూడా విద్యార్థుల పట్ల చూపాలని వారిని క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపాలని అన్నారు. అలా చేస్తేనే విద్యార్థులలో క్రమశిక్షణ వరువడి వారిలో ప్రతిభ వెలికి తీయడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి కవిత ఉపాధ్యాయులు ఎల్బీ రావు తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ఎగ్జిబిట్స్ కి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# హాజ్ పల్లె గ్రామంలో టి-ఫైబర్ సేవల పరిశీలన



రంగారెడ్డి జిల్లా:/నగరనిజం: మంగళవారం, షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండలంలో గల హాజ్ పల్లె గ్రామాన్ని గౌరవ ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి (ఐడిఇఎస్, ఐఏఎస్) ఐటీ మరియు కమ్యూనికేషన్ విభాగం డిప్యూటీ సెక్రటరీ భవేష్ మిశ్రాతో కలిసి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో టి–ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ సేవలను సమీక్షించారు.పర్యటన సందర్భంగా, హాజ్ పల్లె గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన టి–ఫైబర్ సేవలను టి–ఫైబర్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ బృందం వివరణ ఇచ్చారు. ఓటీటీ, ప్రత్యక్ష టెలివిజన్, ఆభాసిక డెస్క్‌టాప్ సేవలతో పాటు ఉచిత ఇంటర్నెట్ సేవలను 170 కుటుంబాలకు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఎటువంటి టెలివిజన్‌లోనైనా ఈ సేవలను యాక్సెస్ చేయగలగడం విశేషంగా పేర్కొనబడింది.తదనంతరం, గ్రామంలోని ఉన్నత పాఠశాలను సందర్శించిన అధికారులు, విద్యార్థులు టి–సాట్ ద్వారా వింటున్న పాఠాలను పరిశీలించారు. టి–ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాల గురించి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇంటరాక్షన్ చేయడంతో పాటు, వారికి అరటిపండ్లు పంపిణీ చేశారు.గ్రామ ప్రజల ఇళ్లను సందర్శించిన అధికారులు, టి–ఫైబర్ నెట్‌వర్క్ వినియోగంపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటర్మీడియట్ చదువుతున్న ఒక విద్యార్థిని ఇంట్లో టి–ఫైబర్ నెట్‌వర్క్ వినియోగించి యూట్యూబ్ ద్వారా పాఠాలను చదవడం, ఆభాసిక డెస్క్‌టాప్ ఉపయోగించడం ఎలా చేస్తుందో ప్రత్యేకంగా పరిశీలించారు. పాత సీఆర్టీ టెలివిజన్‌లలో కూడా టి–ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్‌ను ఉపయోగించే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు.గ్రామ ప్రజలు టి–ఫైబర్ సేవల ప్రభావంతో సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలో స్వయం సహాయక మహిళా సంఘం ద్వారా మీసేవ సేవలను అందించగలమని అధికారులు తెలిపారు. టి–ఫైబర్ సేవలు గ్రామ ప్రజలకు విస్తృత ప్రయోజనం కలిగిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో జిల్లా ప్రణాళిక అధికారి సురేష్ మోహన్, షాద్ నగర్ విభాగ అధికార ప్రతినిధి, ఫారూక్ నగర్ మండల అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారి తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అహిల్యాబాయి హోల్కర్ 300వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



గుంతపల్లి, మార్చి 4/నగరనిజం: దేవి అహిల్యాబాయి హోల్కర్ 300వ జయంతి పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఆమె సేవలను స్మరించేందుకు ఘన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. వసంత గౌరీ, కళాశాల హెచ్ఆర్ డైరెక్టర్ డా. వై. జయప్రదతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన డా. వసంత గౌరీ, అహిల్యాబాయి హోల్కర్ ధైర్యం, న్యాయ పరిపాలనకు చేసిన కృషిని ప్రస్తావిస్తూ, ఆమె 17వ శతాబ్దంలో సనాతన ధర్మ పరిరక్షణలో కీలక పాత్ర పోషించిన గొప్ప సామాజిక సంస్కర్త అని అభివర్ణించారు. కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథులను సన్మానించి, వారి సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డా. రామచంద్ర రెడ్డి, డా. ఉమా మహేశ్వరరావు, డా. బాలాజీ, డా. అజ్మల్ హుస్సేన్, సలహాదారు డా. రమణ రెడ్డి, కళాశాల ఇన్చార్జి బోస్ బాబు, పీఆర్ శ్రీనివాస్ నాయుడు, అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ (ఏబీఆర్ఎస్ఎం) సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు అహిల్యాబాయి హోల్కర్ జీవితంలోని స్ఫూర్తిదాయకమైన అంశాలను పరిచయం చేసింది.

# ఘనంగా పార్వతి పరమేశ్వరుల వార్షిక కల్యాణ మహోత్సవం



అబ్దుల్లాపూర్ మెట్ / నగరనిజం: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం తారమతి మెట్ గ్రామంలోని మహంకాళి దేవాలయంలో శ్రీ పార్వతి పరమేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంను వైభవంగా నిర్వహించారు..ఈ కల్యాణ మహోత్సవంలో గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామి వారి కల్యాణ కార్యక్రమంను నిర్వహించారు.. ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా స్వామి వారి కల్యాణ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ మూల మహేశ్ గౌడ్ తెలిపారు.కోరిన కోరికలు తీర్చే ఆ పరమశివుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలన్నారు. ఈ కల్యాణ మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.



# జిల్లా కలెక్టర్ సీ. నారాయణ్ రెడ్డి ఆకస్మిక తనిఖీ



రంగారెడ్డి జిల్లా, మార్చి 04:/నగరనిజం : షాద్నగర్ నియోజకవర్గంలోని ఫారుక్ నగర్ మండలంలోని కమ్మదానం గ్రామంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలను జిల్లా కలెక్టర్ సీ. నారాయణ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా, పాఠశాలలోని కిచెన్ కం డైనింగ్ హాల్, స్టోర్ రూమ్, డార్మెటరీలను సందర్శించి, బియ్యం, కూరగాయలు, పప్పు దినుసులు, వంట నూనె, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. సరుకుల స్టాక్ రిజిష్టర్ తనిఖీ చేసి, అందులో నమోదైన వివరాలను పరిశీలించారు. అంతేకాకుండా, పాఠశాల చుట్టూ ఉన్న ప్రహరీ గోడను పరిశీలించి, గోడ మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కిచెన్‌లో ఉన్న స్టీమ్ యూనిట్ పనిచేయని పరిస్థితిలో ఉందని గుర్తించిన కలెక్టర్, దీనిని త్వరలోనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఇందుకు అవసరమైన బడ్జెట్ కేటాయించి, మెషీన్‌ను తిరిగి కార్యకలపాల్లోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం 680 పైచిలుకు మంది విద్యార్థినులు ఈ పాఠశాలలో చదువుకుంటున్నందున, అన్నం మరియు ఇతర ఆహార పదార్థాలను శుభ్రతతో సమకూర్చాలని ఆయన సూచించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ, పాఠశాల ప్రిన్సిపాల్ విద్యులత, ఫారుక్ నగర్ ఎమ్మార్వో, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE